

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

ఎన్నికల బరిలో.. మహిళా నేతలు



- కాంగ్రెస్ అభ్యర్థులే అధికం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఎక్కువ మంది మహిళా అభ్యర్థులను రంగంలోకి దించింది. 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 4 నియోజకవర్గాల్లో మహిళా నేతలను బరిలోకి దింపింది. ఇందులో ఒకరు ఓసి, ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళా అభ్యర్థులుండడం గమనార్హం. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థిగా యశస్వినీరెడ్డి (ఓసి), ములుగులో సీతక్క (ఎస్టీ), స్టేషన్‌ఘన్‌పూర్‌లో సింగాపురం ఇందిర (ఎస్సీ), వరంగల్ తూర్పులో కొండా సురేఖ (బిసి) పోటీలో వున్నారు. నలుగురు అభ్యర్థులు నాలుగురకాల సామాజికవర్గాల నేతలు కావడం చర్చనీయాంశంగా మారింది. సామాజిక సమీకరణలు అమలు చేసే బిఆర్ఎస్ సైతం కేవలం ములుగు నియోజకవర్గంలో మాత్రమే బడే నాగజ్యోతిని రంగంలోకి దించింది. బిజెపి మూడు నియోజకవర్గాల్లో మహిళా అభ్యర్థులను పోటీకి నిలబెట్టింది. ఈ ఎన్నికల్లో మహిళా నేతలు అధికంగా పోటీ చేస్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల బరిలో మహిళా నేతలు

కాంగ్రెస్ అభ్యర్థులే అధికం..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈసారి ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల నుండి ఎక్కువ సంఖ్యలో మహిళా నేతలు రంగంలోకి దిగారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుండి నాలుగు నియోజకవర్గాల్లో మహిళా నేతలను పోటీకి నిలిపారు. పాలకుర్తి, ములుగు, వరంగల్ తూర్పు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇందులో ఇద్దరు నేతలు మాత్రమే రాజకీయ అనుభవం కలిగిన నేతలుగా కాగా, మిగతా నేతలిద్దరూ రాజకీయాల్లో కొత్త అనే చెప్పాలి. బిజెపి సైతం వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి, డోర్నకల్ నియోజకవర్గాల్లో మహిళా నేతలను రంగంలోకి దించింది.

'తూర్పు'లో సురేఖ

మాజీ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన సురేఖ వైఎస్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. సురేఖ తొలిసారి శాయంపేట నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1999లో శాయంపేట నుండి తొలిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప బిజెపి ప్రత్యర్థి దేవు సాంబయ్యపై 571 ఓట్ల స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. రెండోసారి ఇదే నియోజకవర్గం నుండి 2004లో పోటీ చేసి తన సమీప బిజెపి ప్రత్యర్థి జి. ప్రేమేందర్‌రెడ్డిపై 44 వేల 24 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. శాయంపేట నియోజకవర్గం రద్దు కావడంతో సురేఖ 2009లో పరకాలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప టిఆర్ఎస్ ప్రత్యర్థి మొలుగూరి భిక్షపతిపై 12 వేల 800 మెజార్టీతో విజయం సాధించి వైఎస్ కేబినెట్‌లో మంత్రి అయ్యారు. వైఎస్ మరణాంతరం సురేఖ కాంగ్రెస్‌ను వీడి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2012లో పరకాలలో జరిగిన ఉప ఎన్నికలో వైఎస్సార్‌సిపి నుండి పోటీ చేసిన కొండా సురేఖ

▸ మిగతా 2లో...



పల్లాకు ప్రజల నీరాజనాలు

- జనగామ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రచారం
- జనగామ పట్టణంలో గడపగడపకు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. జనగామ ప్రాంత సమగ్ర లక్ష్యంగా ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 1, 13, 14, 16 తదితర వార్డులలో గడప గడపకు విస్తత ప్రచారం నిర్వహించారు. బీడీలు చుట్టే తల్లి దగ్గరికి వెళ్లి బాగోగులు తెలుసుకొని నేను అండగా ఉన్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణ సుందరీకరణకు మరింత కషి చేస్తానన్నారు. పట్టణంలోని రంగప్ప చెరువు అభివద్ధి, నగర సుందరీకరణ, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్లు ప్రజా సేవకుడిగా పని చేస్తానన్నారు. సమగ్రాభివద్ధి కోసం ప్రజలంతా బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. జనగామ నియోజకవర్గం ఇప్పటికే చాలా అభివద్ధి చెందిందని, ఇంకా చెందాల్సి ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, నియోజకవర్గ పెద్దల సలహాలు, సూచనలతో అభివద్ధిని వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. జనగామపై బీఆర్ఎస్ జెండాను ఎగువేస్తానని స్పష్టం చేశారు.ప్రత్యేక ప్రణాళికతో సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని, జనగామకు చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో నియోజవర్గ సమగ్రాభివద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ప్రజల వద్దకు వచ్చి అబద్ధపు మాటలు చెపుతున్నారన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివద్ధిని చూసి ఆశీర్వదించి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బండ యాదగిరి రెడ్డి, సురేష్ రెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, యాదగిరి వెంకటేశాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా చల్లా ప్రచారం



నవతెలంగాణ-పరకాల

ఈ నెల 30న సాధారణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం మండలంలోని మలక్‌పేట, లక్ష్మీపురం, హైబత్‌పల్లి, వెంకటపురం గ్రామాల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డికి గ్రామ గ్రామాన ప్రజలు, కుల సంఘాలు, నాయకులు, కార్యకర్తలు మహిళలు బ్రహ్మరథం పట్టారు. టీఆర్ఎస్ గెలుపే చల్లా గెలుపు అంటూ నినాదాలు హోరెత్తడంతో ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఎంతో అభివద్ధి చెందిందని నిరుపేదల సంక్షేమం కొరకు అహర్నిశలు కషి చేసే సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకొని ఆర్థిక స్వావలంబ దిశలో పయనించాలన్నారు. అడగకుండానే అన్ని ఇచ్చే మన అభివద్ధి నేత సీఎం కేసీఆర్ కావాలా పేదలను మోసం చేసే కాంగ్రెస్ పార్టీ కావాలని ప్రశ్నించారు మూడుసార్లు ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరకాలలో అభివద్ధి చేస్తానని నమ్మి మోసపోతే ఐదేళ్లు గోసపడతామన్నారు. వచ్చే నెలలో ప్రతి తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళకు నెలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద రూ.3వేలు, అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డుదారుకి సన్న బియ్యం అందజేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివద్ధి చేసేందుకు మళ్లీ టిఆర్ఎస్ పార్టీని గెలిపించి పట్టం కట్టాలని అన్నారు. మీ ధర్మారెడ్డి అభివద్ధి ప్రదాత అనుకుంటే మరొకసారి అవకాశం ఇస్తే అభివద్ధి ఏంటో చూపిస్తూ వచ్చే రోజుల్లో యువతకు మెగా టెక్స్టైల్

▸ మిగతా 2లో...

ప్రభుత్వ భూములపై సమీక్ష జరపాలి



- పాలకులే ప్రభుత్వ భూమిని తమ అనుయాములకు కట్టబెడుతున్నారు
- సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

▸ వివరాలు 2లో...

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం

- బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు వెంకట్రాములు

ఇంటింటా కాంగ్రెస్ సంకల్ప యాత్ర



- పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి యశస్విని ఝాన్సీరెడ్డి

▸ వివరాలు 5లో...



నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది నేనే

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

▸ వివరాలు 6లో...

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం నవంబర్ 12, 2023 www.navatelangana.com

ఎన్నికల బరిలో మహిళా నేతలు

మొదటి పేజీ తరువాయి..

తన సమీప టీఆర్ఎస్ ప్రత్యర్థి మొలుగూరి భిక్షపతి చేతిలో ఓడిపోయారు. అనేక రాజకీయ పరిణామాల నేపథ్యంలో 'కొండా' దంపతులు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ క్రమంలోనే 2014లో కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి నాడు మంత్రిగా వున్న కాంగ్రెస్ అభ్యర్థి బస్వరాజ్ సారయ్యపై 55 వేల భారీ మెజార్టీతో గెలిచారు. సీఎం కేసీఆర్ కేబినెట్‌లో మంత్రి పదవినాశించి భంగపడి చివరకు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. 2018లో మళ్లీ పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో సురేఖ 46 వేల భారీ మెజార్టీతో ఓడిపోయారు. దీంతో పరకాల నియోజకవర్గాన్ని వీడుతున్నట్లు భవిష్యత్తులో వరంగల్ తూర్పు నుండే పోటీ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు తాజా ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి సురేఖ పోటీ చేస్తున్నారు.

మన్నెం వీరవనిత సీతక్క

ములుగు నియోజకవర్గం (ఎస్టీ) నుండి ఇప్పటి వరకు రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్క మరోమారు ఎన్నికల బరిలో నిలిచింది. ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన సీతక్క తొలుత టిడిపి అభ్యర్థిగా 2004లో పోటీ చేసి ఓడిపోయారు. తొలిసారి 2009లో పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పొదెం వీరయ్యను ఓడించింది. ఈ ఎన్నికల్లో 18 వేల భారీ మెజార్టీతో సీతక్క గెలిచింది. 2014లో నియోజకవర్గంలో త్రిముఖ పోటీలో మూడో స్థానంలో నిలిచింది. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా సీతక్క పోటీ చేసి తన సమీప టీఆర్ఎస్ ప్రత్యర్థి అజ్మీరా చందూలాల్‌పై 22 వేల భారీ మెజార్టీతో విజయం సాధించింది. ఆలిండియా మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రాహుల్‌గాంధీ చేసిన 'భారత్ జోడో యాత్ర'లో సీతక్క రాహుల్‌కు తోడుగా చాలా రాష్ట్రాల్లో పాదయాత్ర చేశారు. తాజా ఎన్నికల్లో సీతక్కను ఓడించడానికి బిఆర్ఎస్ ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన ములుగు జడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని రంగంలోకి దించారు. ఈ నియోజకవర్గంలో ఇద్దరి మధ్య ఉత్కంఠభరితమైన పోటీ నెలకొంది.

'స్టేషన్'లో సింగాపురం

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం (ఎస్సీ)లో 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా సింగాపురం ఇందిర తొలిసారి పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తాటికొండ రాజయ్య తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి సింగాపురం ఇందిరపై 35 వేల భారీ మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితాలోనే సింగాపురం ఇందిర పేరును ఖరారు చేసింది. ఈ ఎన్నికల్లో విజయం సాధించడానికి తీవ్రంగా ప్రచారం చేస్తుంది. బిఆర్ఎస్ నుండి బరిలోకి దిగిన మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరికి కాంగ్రెస్ అభ్యర్థి సింగాపురం ఇందిర గట్టి పోటీనివ్వడమే కాకుండా ఓడించి రికార్డు సృష్టించాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది.

పాలకుర్తిలో యశస్వినీ ...

పాలకుర్తి నియోజకవర్గంలో ఓటమి ఎరుగని బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయార్‌రావును కొత్తగా రాజకీయ ఆరంగేట్రం చేసిన యశస్వినీరెడ్డి ఢీకొంటుంది. అపార రాజకీయ అనుభవముండి, వర్ధన్నపేటలో మూడుసార్లు, పాలకుర్తి నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన 'ఎర్రబెల్లి'ని ఓడిస్తానని యశస్వినీ ప్రచారాన్ని పతాకస్థాయిలో చేపట్టింది. పాలకుర్తి నియోజకవర్గం పోటీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 'ఎర్రబెల్లి'ని ఓడించడానికి అత్త ఝాన్సీని తొలుత కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దించింది. నెలరోజులపాటు ఝాన్సీ నియోజకవర్గంలో గ్రామస్థాయిలో ప్రచారం చేసింది. పౌరసత్వం జారీలో సాంకేతిక లోపాలు నెలకొనడంతో ఆమె కోడలు యశస్వినీని రంగంలోకి దించారు. అపార అనుభవమున్న 'ఎర్రబెల్లి'ని రాజకీయ అనుభవం లేని తాజాగా రాజకీయ ఆరంగేట్రం చేసిన యశస్వినీ ఢీకొనడం రాష్ట్రవ్యాప్తంగా ఈ నియోజకవర్గంపై దృష్టి సారించే అవకాశం కలిగించింది.

పోటీలో బడే నాగజ్యోతి

ములుగు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ తన అభ్యర్థిగా ములుగు జడ్పీ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని రంగంలోకి దించింది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్కను ఓడించడానికి అదే సామాజిక వర్గానికి చెందిన బడే నాగజ్యోతిని పోటీకి నిలిపారు. బడే నాగజ్యోతి కుటుంబ సభ్యులకు మావోయిస్టు పార్టీ నేపథ్యం వుండడం గమనార్హం. సీతక్క పూర్వరంగంలో జనశక్తిలో పనిచేసి లొంగిపోయి రాజకీయాలోకి రావడం తెలిసిందే. ఈ క్రమంలో సీతక్కను ఓడించడమే ధ్యేయంగా నాగజ్యోతిని రంగంలోకి దింపడంతో ఇక్కడ పోటీ రసవత్తరంగా మారింది.బిజెపి సైతం వరంగల్ పశ్చిమలో రావు పద్మ, భూపాలపల్లిలో చందుపట్ల కీర్తిరెడ్డి, డోర్నకల్‌లో భూక్యా సంగీతను పోటీలో దింపింది.

ఓటర్ అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-హనుమకొండ

ఓటు ఆవశ్యకతను తెలియజేస్తూ, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ, కాకతీయ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమ కొండ అధ్యక్షుడు సయ్యద్ సర్ఫరాజుద్దీన్, లయన్ సయ్యద్ ఇక్బాల్ మొహియుద్దీన్, కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ లయన్ శంకర్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా చల్లా ప్రచారం

మొదటి పేజీ తరువాయి..

పార్క్ లో ప్రతి గ్రామానికి 50 మంది చొప్పున నిరుద్యోగులు, నిరు పేదలకు ఉపాధి కల్పిస్తానని, అభివద్ధి నినాదంతో మాటకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, మలక్‌పేట సర్పంచ్ శ్రీనివాస్‌లు పార్టీ కండువాగప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఎమ్మెల్యే పరామర్శ

జర్నలిస్టు గడ్డం బాలరాజ్ వత్తిలో భాగంగా ఇటీవల కాలంలో సాయంత్రం ప్రచార కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలై చేయి విరిగింది దీంతో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన పర్యటనలో భాగంగా జర్నలిస్ట్ గడ్డం బాలరాజు ఇంటికి చేరుకొని పరామర్శించి సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

పేదోడికి అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికుడ : మండలంలోని చర్లపల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి పార్టీ లో చేరారని, రానున్న రోజుల్లో అధికారంలోకి రాగానే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేదోడికి అండగా ఉంటామని తెలిపారు. పార్టీ లో చేరిన వారు గోగుల రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్), నందికొండ మహేందర్ రెడ్డి (సీనియర్ నాయకులు), బొల్లారం రంజిత్, ప్రశాంత్, శనిగరం ప్రభు, శనిగరం మధుకర్, శ్రీపతి గంగారాం మహేష్, సిద్దంకి అనిల్, పొడిశెట్టి బ్రహ్మం (టీడీపీ గ్రామ అధ్యక్షుడు), తాళ్లపల్లి సాగర్, దయ్యాల బాలాజీ, రావుల రాజేష్, రావుల రాములు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల కమిషన్ ఆదేశాలను విధిగా పాటించాలి

పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ

నవతెలంగాణ-నర్సంపేట

భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని ఎన్నికల అబ్జర్వర్ అమిత్ ప్రతాప్ సింగ్ అన్నారు. పోలింగ్ నిర్వహణలో శనివారం సాధారణ ఖర్చుల అబ్జర్వర్ అమిత్ ప్రతాప్ సింగ్ నియోజకవర్గ పరిధిలోని అయ్యప్ప గుడి వద్ద ఉన్న ఎస్ఎస్‌టీ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేస్తున్న ప్రతి వాహనాన్ని వీడియోలో చిత్రీకరించాలన్నారు. ఎన్నికలు పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహించడానికి ఎంసీసీటీం పని చేయాలన్నారు. అనంతరం నర్సంపేట ఆర్వో కార్యాలయం తనిఖీ చేశారు. ఆర్వో కష్ణ వేణి వారికి ఎన్నికల నిర్వహణ తగు ఏర్పాట్ల గురించి వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల ఖర్చుల నివేదికలు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు నివేదికలు సమర్పించాలని సహాయ ఖర్చుల అధికారి శ్రీనివాస్‌కు తగు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఏసీపీ తిరుమల, ఏఆర్వో విశ్వ ప్రసాద్, సిఐ లు కిషన్,రవీందర్ ,ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ స్వాగతిస్తున్నాం

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు

నవతెలంగాణ-హన్మకొండ

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు ఇప్పటివరకు తీరని అన్యాయమే జరిగిందన్నారు. బీసీ కుల గణన చేపడతామని బీసీ సబ్‌ప్లాన్ చట్టం చేసి ఏటా రూ.25 కోట్లు కేటాయిస్తామని, ఎంబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్సమెంట్ చేస్తామని, చేనేత ,గీత పని వారి లాగా మిగతా కుల వత్తుల వారందరికీ 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామనడం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 23శాతం నుండి 42శాతానికి పెంచుతామనడం ,చేతి వత్తుల వారి అందరికీ 90శాతం సబ్సిడీతో పరికరాలు అందించడం, మొదలైన డిక్లరేషన్ లోని హామీలు బీసీల అభ్యున్నతికి తోడ్పాటు ఇచ్చేవే అని అన్నారు.



బీసీలు చైతన్యంతో సంఘటితమై ఎన్నికలలో తమ సత్తా చూపించాలనని, బీసీల ప్రయోజనాలు కాపాడే వామపక్ష ,ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల విజయానికి కషి చేయాలన్నారు. హక్కుల సాధన కోసం, చట్టసభలలో రిజర్వేషన్ల కోసం రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం రాబోయే కాలంలో రాజకీయాలకతీతంగా పోరాటాలకు సంసిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూములపై సమీక్ష జరపాలి

పాలకులే ప్రభుత్వ భూమిని తమ అనుయాయులకు కట్టబడుతున్నారు
సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

నిజాం పాలనలో భూముల పట్ల స్పష్టమైన విధానం ఉండే దని, రాజు తన స్వంత భూము లపై (సర్ఫే కాస్) ఎవరైనా కోర్టు లో గెలిస్తే అక్కడితో వొదిలి వే యాలని, అదేఒక్క గజం ప్రభుత్వ భూమి ఓడిపోయినా ఉన్నత న్యా యస్థానం వరకు పోరాటం చే యాలనే నిబంధన ఉండేదని అ లాంటి తెలంగాణలో నేడు పాలకులే ప్రభుత్వ భూమినివారి అనుయాయులకు కట్టబెడుతు న్నా రని రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కన్వెన్షన్ హాల్లో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 'పదేళ్ల తెలంగాణ- ప్రజల ఆకాంక్షలు- కర్తవ్యాలు' అనే అంశంపై విశ్రాంత ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డి, పీపుల్స్ జాక్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణంలో 485 చెరువులు, కుంటలు అన్యాక్రాంతమయ్యాయనిఅలా అన్యాక్రాంతమైన చెరువుల పట్ల గడిచిన 10 ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి ? సమైక్య రాష్ట్రం అంతమొందేవరకు అన్యాక్రాంతమైన భూములు ఎన్ని ? తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అన్యాక్రాంతమైన భూములెన్ని ? సంపద ఎవరి చేతి నుండి ఎవరి చేతిలోకి వెళ్లేయో సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ఆత్మగౌరవం ఎవరికి కావాలి ? ఆత్మగౌరవ భవనాలు ఎవరికి ఇవ్వాలని ? వారి స్వంత రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను అప్పనంగా ఉన్నత వర్గాలకు అప్పజెప్పడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లేనని అన్నారు. సంపన్న రాష్ట్రమని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రమని చెపుతూనే ఇంకా తెల్ల రేషన్‌కార్డులు ఎందుకు పెంచుతున్నట్లు ? రూ.50 లక్షల పెన్షన్లు ఇస్తే మేము రూ.2.5 కోట్ల పెన్షన్లు ఇస్తున్నామని చెబుతున్న పాలకులు రాష్ట్ర సంపద ఏమవుతున్నట్లో చెప్పాలని అన్నారు. పాలకులు ఇవ్వడం ఎంటి? ప్రజలు తీసుకోవడం ఎంటి ? ప్రజాస్వామ్య విలువలు ఎటుపోతున్నట్లు ? స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వంతో నడవాల్సిన పాలన ఎటుపోతున్నట్లు ? తెలంగాణలో స్వేచ్ఛా, సమానత్వం, ప్రజల ఔన్నత్యం అన్ని ఎక్కడ పోతున్నాయి ? అనిప్రశ్నించారు. భూములు, ఆస్తులు ప్రభుత్వానివి కావని అవి ప్రజలవని అందుకే వాటిని పబ్లిక్ ప్రాపర్టీ అంటారని ప్రజల ఆస్తిని ప్రజల కోసం ఉపయోగించాలని అన్నారు.

సంక్షేమ పథకాల గూర్చి ప్రజలు ఎదురు చూడడం, వాటిని ఇస్తున్న పాలకులు వాటినే గొప్పగా చెప్పుకోవడం తెలంగాణలో మేధావులు, విద్యావంతులు గతం కన్నా ఎక్కువగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ న్యాయం మీద నమ్మకముండి న్యాయమూర్తుల మీద నమ్మకం కోల్పోతున్న నేటి రోజుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి లాంటి వాళ్ళు చాలా అరుదని, సమాజ హితం కోసం న్యాయవాద వత్తిలో నిబద్ధతతో ప్రజలను చైతన్యం చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలంగాణ ప్రజలను జాగతం చేసే సమావేశానికి హాజరవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. విద్యార్థి దశ నుండి యూనివర్సిటీలో ప్రజల పక్షాన, ప్రగతిశీల భావాలతో ఎదిగిన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ నేటికి ప్రజల పక్షాన నిలబడి ఖచ్చితమైన విశ్లేషణలు వ్రాయమే కాకుండా నేరుగా ప్రజా క్షేత్రంలో ఉద్యమాలు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అణచివేతపై ప్రతిఘటన చేసే బావాలు ప్రజలకు ఉండాలని, పాలకుల దుర్మార్గాలపై ప్రశించే హక్కు ప్రజలకు ఉండాలని అన్నారు.

పాశం యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్నాం కానీ ఆ ఎక్కడ పచ్చగా ఉంటే అక్కడ పక్షులు వాలినట్లు ఇంతకాలం దుర్మార్గ పాలనలో కొనసాగిన నాయకులు నేడు కాంగ్రెస్ లోకి వస్తున్నారని పాలన మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మళ్లీ దోపిడి పాలన కొనసాగే ప్రమాదముందని అన్నారు. దొంగల రాజ్యం కొనసాగుతున్నపుడు పౌర సమాజం నిఘా పెంచినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని అన్నారు. దేశంలో మోడీ పాలన, తెలంగాణలో కె సి ఆర్ పాలనలో కనీసం ప్రశ్నించే స్థితి లేదని ఎన్నో పోరాటాలకు, త్యాగాలకు, తెగువకు నెలవైన తెలంగాణ మరో పోరాటం చేయాలని అన్నారు. మేలుకో తెలంగాణ ఏలుకో తెలంగాణ నినాదంతో తెలంగాణ పౌర సమాజం కథం తొక్కాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఓడించే సత్తా కాంగ్రెస్ కు లేదని ఆనాటి తెలంగాణ ఉద్యమకారులు తటస్థంగా ఉన్నారని, తటస్తత వీడి బి ఆర్ ఎస్ ఓటమికి తెలంగాణ పౌర సమాజం మరో పోరాటం చేయాలని అన్నారు.వ్యవసాయ కూలీలకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని అన్నారు. రైతుకు గిట్టబాటు ధర లేకున్నా దినసరి వస్తువులు మాత్రం ప్రజలు కొనలేనంతగా పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్ వ్యవస్థకు అప్పజెప్పి కార్పొరేట్ వ్యవస్థను పెంచి దోపిడీని పోషించే కె సి ఆర్ పాలనను అంతం చేయాలి. పీపుల్స్ ఎజెండా పాలన స్థాపన కోసం కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిపి జాక్ కో కన్వీనర్ రవిచంద్ర, టి పి జాక్ కో కన్వీనర్ మైస శ్రీనివాస్, వి సి కె పార్టీ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, టి పి జాక్ నాయకులు బి. రమాదేవి లు మాట్లాడుతూ ప్రజల గొంతుకలను స్థిరంగా ఉంచడం కోసం ఉద్యమకారులు కషి చేసి కె సి ఆర్ పాలనను అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు నల్లెల రాజయ్య, సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, దిడ్డి ధనలక్ష్మి, శాగంటి మంజుల, కేడల ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

బైండోవర్లు,144 సెక్షన్లపై ఎన్నికల పరిశీలకుల ఆరా



నవతెలంగాణ-నెక్కొండ

సాధారణ ఎన్నికల దృష్ట్యా నెక్కొండలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్ శనివారం సందర్శించారు. స్థానిక అధికారులతో కలిసి రెడ్లవాడ, నెక్కొండ, అలంకానిపేట, అప్పాల్‌రావుపేట, చంద్రుగొండ పో లింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో సమాసాత్మక కేంద్రాల్లో ఏర్పడిన అవాంతరాలపై అధికారులను వివరాలను తెలుసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాలపైఈఎన్నికల్లో అధికారులు తీసుకుంటున్న చర్యలు, బైండోవర్లపై ఆరా తీశారు. బైండోవర్తోపాటు ఎన్నికలవేళ 144 సెక్షన్ అ మలు తీరుపై పోలీసులతో చర్చించారు. ఎన్నికలపై అధికారులు తహశీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సీఐ హతిరామ్, ఎస్సై జానీపాషాలకు అబ్జర్వర్ సూచనలు చేశారు.

హెచ్‌సీయూలో ఎస్ఎఫ్ఐదే విజయబావుటా

నవతెలంగాణ-మట్టెవాడ



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం హెచ్‌సీయూలో శుక్రవారం జరిగిన యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ జెండా రెపరెపలాడింది. ఈ ఎన్నికల్లో మతోన్మాద ఏబీవీపీకి ఘోర పరాభవం ఎదురైంది. ఎస్ఎఫ్ఐ విజయం సాధించిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ తరపున శనివారం జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయులో జరిగిన ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ విజయ ఢంకా మోగించిందన్నారు. అదేవిధంగా ప్రగతిశీల శక్తులు, అభ్యుదయ భావాలకే విద్యార్థులు పట్టం కట్టారని, విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద రాజకీయాలకు తావులేదని విద్యార్థులు మరోసారి నిరూపించారన్నారు. అధ్యయనం పోరాటం మా నినాదం అంటూ అనునిత్యం ఆశయబాటలకై అడుగులు వేస్తూ దోపిడి రహిత సమాజం వైపు కుల, మత, ప్రాంత, లింగ బేధాలు లేని సోషలిజం వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారన్నారు. హెచ్‌సీయూలో ఎస్ఎఫ్ఐ విజయకేతనం సందర్భంగా మేధావులు ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేయడం శుభ పరిణామం అని అన్నారు.

నన్నపునేనిపై ఎన్నిక ఉల్లంఘన కేసు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ పై ఎన్నిక నియమావళి ఉల్లంఘన కేసు నమోదు అయింది. ఈ మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు. శుక్రవారం బల్దియ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బారాస తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ర్యాలీ కోసంమని అధికారుల వద్ద నుండి 300 మంది తో పర్మిషన్ తీసుకొని అందుకు విరుద్ధంగా పోచం మైదాన్ రత్న హోటల్ నుండి ఎంజీఎం వరకు 5 వేల పైచిలుకు జనంతో రోడ్లపై వచ్చి ఎన్నిక ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగించాడని ఆరోపిస్తూ ఫ్లయింగ్ స్క్వాడ్ ఆర్వో 106 అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అధికారంలోకి రాగానే పథకాల అమలు

నవతెలంగాణ-నర్సంపేట



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలు అమ లు చేస్తామని నర్సంపేట అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సర్వాపురం 4,5 వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని రాజుపేట, ముత్యాలమ్మతండా, జంగాలపెల్లి తండాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల పాటు పాలన సాగించిన కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించి మోసగించాడన్నారు. రూ. 6లక్షల కోట్ల అప్పులు చేశాడని కనీసం ఉద్యోగులుకు ప్రతీనెలా వేతనాలు ఇవ్వలేని స్థితిలోకి తీసుకొచ్చి దివాళతీయించాడన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకొనేందుకు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలన్నారు. నర్సంపేటలోని బీఆర్ఎస్ నాయకులు అధికార అహంకారంతో వ్యవహరిస్తూ రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ ఆస్తులను కూడగట్టరని విమర్శించారు. పాకాల, మహబూబాబాద్ రోడ్డులోని అక్రమ కట్టడాలు చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి వారి ఆగడాలకు అడ్డుకట్టవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, ఓర్సు తిరుపతి, పెండెం రామానంద్, వేముల సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలువేరు రజనీభారతీ తదితరులు పాల్గొన్నారు.

స్వంత గూటికి చేరిన అచ్చ విద్యాసాగర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ తూర్పులో 2009లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అచ్చ విద్యాసాగర్ స్వంత గూటికి చేరారు. అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వరంగల్ 42 వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జనసేన తూర్పు ఇంచార్జి తాళ్లపెల్లి బాలు గౌడ్‌లు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.

కౌంటింగ్ కేంద్ర్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య ఆర్‌ఓలు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీవాఖడేలతో కలసి ఏనుమాములుగా మార్కెట్‌యార్డులో వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డ్‌లోని అన్ని బ్లాకుల గదులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం నియోజకవర్గాల వారీగా ఈవీఎంలు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ల పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో 14టేబుళ్ల ఏర్పా టు చేయాలని, ఏవిధంగా అమరిస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు. కేంద్ర ఏర్పాటు ప్రక్రియలో భద్రతా తదితర అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమష్టిగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ఆర్వోలు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్స్, ప్రవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదేవిధంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వీఐపీ పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిననీటి, టాయ్లెట్ల సౌకర్యం, పార్కింగ్‌లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల , ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది , ఈవీఎం కమిషన్ హాల్, కమ్యూనికేషన్ గది, అబ్జార్వర్ల గది, మిడియా సెంటర్ ఏర్పాటు చేసే ప్రాంతా లను పరిశీలించారు. కార్యక్రమంలో డిసిపి రవీందర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు హస్తానిదే : మాజీ మంత్రి కొండా



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకతే రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వస్తుందని వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి కొండా సురేఖమురళీధర్‌రావు అన్నారు. శనివారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కొండా దంపతుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు అధికార పార్టీకి చెందిన తాజా, మాజీ కార్పొరేటర్లు, పలు వురు పార్టీ కీలక నేతలు కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం కొండా దంపతులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నుంచి రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్‌రాజు, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్, బాసాని శీను, బిల్ల పవన్, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, జన్ను ప్రసన్న, బ్లాక్ నాయకుడు గోరంటల రాజు, 23వ డివిజన్ ప్రెసిడెంట్ కొక్కుల సతీష్, తోట వేణు తదితరులు మరో 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం శుభ సూచకం అన్నారు. వరంగల్ తూర్పులో అభివృద్ధి ఏం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని కొండా దంపతులు చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. నిరుద్యోగం పెరిగి జీవనోపాధిలేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారం హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. వరంగల్‌నగరం ఇప్పటి నుండి చిన్నవర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారంచూపలేకపోయారు వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత సమస్యను పట్టించుకోలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలకు లొంగకుండా ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన నాయ కులు, మాట్లాడుతూ అనునిత్యం పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకులు కొండా దంపతులని కొండా సురేఖను ఎమ్మెల్యేగా గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.

వర్ధన్నపేటలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

- హస్తం పార్టీకి మండల అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ గుడ్ బై ...
- 300 కార్యకర్తలతో భారీగా కారెక్కిన కాంగ్రెస్ నాయకులు
- బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ ప్రజలు అభివద్ధిని చూసి బి పార్టీకి మద్దతుఇస్తున్నారని అభివృద్ధి, సంక్షేమ విషయంలో అధినేత కేసీఆర్ రాజిపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కి శ్రీకాంత్ కాంగ్రెస్స్ పార్టీకి రాజీనామా చేసి వర్ధన్నపేట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 300 మందితో వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ , జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బిఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, కొత్త మొహాలు నియోజక వర్గంలో డబ్బుల సంచులతో అంగట్లో పశువులను కొన్నటు కొంటున్నారు అని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు గమనించాలని 20 రోజులు దాటితే కనీసం నియోజకర్గం వైపు కన్నెత్తి కూడా చూడరని, పదేళ్లుగా అహర్నిశలు నియోజకవర్గ అభివద్ధికి కష్టపడుతూ కష్టసుఖాల్లో నియోజకవర్గా ప్రజలకు అండగా ఉంటూ ఆదుకోవడం జరుగుతుందని ఆరూరి రమేష్ అన్నారు. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నాకు మూడోసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, వైస్ చైర్మన్ ఎలంధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
హనుమకొండ
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

హుస్నాబాద్ గడ్డ బీఆర్ఎస్ అడ్డ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

హుస్నాబాద్ గడ్డ టిఆర్ఎస్ అడ్డ అని ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు టిఆర్ఎస్ యువనేత అన్నారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం, వల్భాపూర్, వీరానారాయణపూర్, ఎల్కతుర్తి, దండెపల్లి, కోతులనడుమ, శాంతినగర్ గ్రామాల్లో జరిగిన బూత్‌కమిటీ సమావేశాలలో పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ కారుగుర్తుకు ఓటేసేవిధంగా బూత్‌కమిటీ సభ్యులు సమాయత్తం చేసి గులాబీ శ్రేణుల సత్తా చాటి ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేస్తానని బీఆర్ఎస్‌హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి, గొల్లపల్లి, ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, రాంనగర్, విశ్వనాథ కాలనీ గ్రామాల్లో మాజీ మంత్రి పెద్దిరెడితో కలిసి ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని పనులు చేశానని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేసి చూపించానని అభివృద్ధిజరగలేదని మాట్లాడడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనమన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో అందాయని ప్రజలు గ్రహించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి



నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులు విద్యార్థిదశ నుండే ఉన్నతమైన ఆలోచనలు చేసినప్పుడే ఉన్నతంగా ఎదుగుతారని మోటివేషనల్ స్పీకర్, హనుమకొండ సీడబ్ల్యూసీ మెంబర్ కజాంపురం దామోదర్ అన్నారు. కాజీపేటలోని విజేత హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా దామోదర్ హాజరై విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిదశలో విద్యపై దష్టిసారించాలని, ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళికాబద్ధంగా కృషిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. విద్యతోపాటు, సహవిద్యా కార్యక్రమాలైన, క్రీడలు, సాంస్కృతిక, క్విజ్ తదితర పోటీల్లో పాల్గొనాలన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రతి విద్యార్థికి దేశభక్తి, సామాజిక సేవ ధకృథం ఉండాలని అప్పుడే వ్యక్తిగతమైన ఎదుగుదల, సమాజానికి ఉపయుక్తంగా ఉంటుందని, ఇటీవలికాలంలో చాలామంది విద్యార్థులు అనేక ఆవాంఛనీయ ఆలోచనలు చేస్తూ అసాంఘిక, అమానుషమైన అలవాట్లకు గురియై విలువైన వారి జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. టీనేజ్‌లో విద్యార్థులు ప్రేమ పేరిట అక్రమ లైంగిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఒకవైపు తల్లిదండ్రులకు తీరని అవమానం, శోకం కలిగిస్తూ తమ విలువైన విద్యావ్యాసంగాన్ని చేజేతులా విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, తప్పుడు ఆలోచనలకు బలికాకుండా తమనుతాము కాపాడుకోవాలన్నారు. విద్యార్థిదశ నుండి ఎదుగుతు, వారి గమ్యంవైపు ఎదుగుతున్న క్రమంలో తమను నిరంతరం తప్పుదారి పట్టించే అనేక చెడు అలవాట్లను, తప్పుడు ధోరణులను ప్రేరేపించే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి కల్పన, సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, పాఠశాల కరెస్పాండెంట్ బండి ప్రదీప్, ఉపాధ్యాయులు వీరన్న, కుమారస్వామి, ఝాన్సీ, పూజ, దివ్య , రమ్య రాధిక, నాగమణి, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను తరిమికొట్టడమే మనఎజెండా : కోదండరాం



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న కేసీఆర్‌ను తరిమి కొట్టడమే మన ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదండరాం మాట్లాడుతూ నాటి రాష్ట్ర ఉద్యమ సాధనలో ఎంతోమంది అమరులై రాష్ట్రాన్ని సాధించుకుంటే కేసీఆర్ నాయకత్వంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని నమ్మిపోయి మోసపోయి నేడు గోస పడుతున్నామని అందుకు ఏకైక లక్ష్యం కేసిఆర్ నియంత పాలన ఓడించడమనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీకి నా సంపూర్ణ మద్దతును తెలుపుతున్నానని అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందంటే వారి నాయకుల అభివృద్ధి తప్ప ప్రజల అభివద్ధి జరగలేదని సంక్షేమ పథకాలను దారిమల్లించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పదేళ్లపాలనలో కేసీఆర్ చేసిన దుర్మార్గపు పాలనను అంతమొందించాలని కసితో కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రీన్ ఫీల్డ్‌రోడ్డుతో రైతులకు అన్యాయమే తప్ప లాభం లేదని కేవలం రాజకీయ స్వార్థంతోనే గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మూడువైపులా రావడం రైతుల రైతుల దురదష్టకరమని అన్నారు. ధరణితో ఎలాంటి రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దానిలో స్వల్ప మార్పులు తీసువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా జాబ్ కార్డును రూపొందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధనకు కట్టుబడి ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలు, ఉద్యమాలకు కట్టుబడే రాష్ట్రపోరాటంలో కృషి చేస్తున్నా మని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాలను గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి చెందలేదని ఎమ్మెల్యే స్వార్థ రాజకీయ స్వలాభంతో జిల్లా రావాల్సి ఉండే రాకపోవడం దురదష్టకరమన్నారు. ఇప్పటికైనా ఆర్థిక స్వావలంభన, మంచి స్వయం పరిపాలనతో వనరుల అభివద్ధికి తోడ్పడి పరకాల నియోజకవర్గం రోల్ మోడల్‌గా చేసేందుకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువ కప్పి స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పరిశీలకులు డాక్టర్ శ్రావణ్, నాయకులు దొమ్మటి సాంబయ్య, శ్రీనివాస్, కౌన్సిలర్ జయమ్మ, కొయ్యడ శ్రీనివాస్, రాజేశ్వరరావు, పరమేశ్వర్, రామ్మూర్తి, చంద్రమౌళి, అలీ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన పాలకులకు బుద్ధి చెప్పాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యా రంగం పూర్తిగా విధ్వంసమైందని, ఓట్లు, సీట్లు, అధికార పీఠం పట్ల ఉన్న శ్రద్ధ, ప్రభుత్వ విద్యారంగ అభివృ ద్ధి, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలకు ఎందుకు లేదో తెలంగాణ విద్యార్థి, యువతకు సమాధానం చెప్పాలని పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్ అన్నారు. శనివారం కాకతీయ యూని వర్సిటీ లోని లైబ్రరీ వద్ద విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థి అమరవీరుల చిత్రపటాలకు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు అ ధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ లేకపోతే తెలంగాణ విద్యార్థి, యువతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. గత ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, ఇంటికొక ఉద్యోగంతో పాటు ఉద్యోగం లేని నిరుద్యోగులకు సైతం నిరుద్యోగ భతి కల్పిస్తామని కెసిఆర్‌లు అనేక మోసపూరిత వాగ్దానాలిచ్చి తీరా గద్దెనెక్కినంక తెలంగాణ విద్యార్థి, యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా తీవ్రంగా మోసం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగంగానే హైస్కూల్‌స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించకుండా, ప్రైవేట్ విద్యాసంస్థలను తలదన్నే రీతిలో అన్నిరకాల ఫీజులు పెంచుతూ, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడా నిధుల కేటాయింపులు లేకపోవడంతో విద్యా ప్రమాణాలు,నాణ్యమైన పరిశోధనలు రోజురోజుకు కుంటు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, శాస్త్రీయ విద్యా సాధనతో పాటు కులం, మతం, అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణాలర్పించిన విద్యార్థి అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకపోతే విద్యార్థి ,యువత ఆత్మహత్యల వైపు ఆలోచించకుండా విప్లవ విద్యార్థి అమరవీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్సచేరాలు, రంగవల్లి ,మారోజు వీరన్న లను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ విద్యార్థులంతా గ్రామాలకు తరలివెళ్లి తెలంగాణ సమాజానికి, ప్రజానీకానికి కేసీఆర్, మోడీ పాలనలో విద్యారంగానికి, విద్యార్థి, యువతకు జరిగిన అన్యాయాలను వివరించి రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, జిల్లా నాయకులు ప్రవీణ్, వినయ్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అభిరాం రమేష్, అశోక్, సంగీత, కావేరి, ప్రశాంత్, రమేష్, నవీన్, క్రాంతి , శ్రీనివాస్, మోతిలాల్, షరీఫ్, అనిల్ నాయక్, శ్రీలత, షబానా, శ్రీలక్ష్మి, కుమహరి చందన తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత ఇంట్లో రహస్య మంతనాల్లో మతలబు ఏమిటీ ?

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని స్థానిక డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ మధుమతి రవీందర్ రావు నివాసంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు రహస్య మంతనాల మతలాబ్ ఏమిటోనని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మార్నేని రవీందర్రావు గత ఎన్నికల సమయంలో వారి నివాసం వద్ద పండుగ వాతావరణం ఉండేది. కానీ ప్రస్తుత ఎన్నికల హడావిడి ఏమీ లేదు. స్థానికంగా బలంగా ఉన్న నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దుగా ఉంటుండడం ఏమిటని



చర్చించుకుంటున్నారు. నాయకులతో సమావేశాలు లేవు ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది ఎన్నికలలో అనుసరించవలసిన విధివిధానాలను నాయకులకు, కార్యకర్తలకు, సర్పంచ్‌లకు సూచనలు చేసేవారు. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామస్థాయిలో తమ బలాన్ని పెంచుకునేందుకు పార్టీలు తమ అస్త్రాలను ప్రయోగిస్తూ వస్తున్నారు.

సర్పంచ్‌లే టార్గెట్ ...

అధికార బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ ఆ పార్టీలో సరైన గుర్తింపు దక్కలేదని అసంతృప్తితో ఉన్న సర్పంచ్‌లే టార్గెట్‌గా కాంగ్రెస్ పావులు కదుపుతూ ప్రోత్సహిస్తూ వస్తుంది.అధికార బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ పోటాపోటీగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని ప్రజలు వాపోతున్నారు.

c
m
y
k

ఎవరైనా నేరుగా నన్ను కలువొచ్చు : జనరల్ అబ్జర్వర్ రవిష్‌గుప్తా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో 2023 ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా ఐఏఎస్ అధికారి రవిష్ గుప్తాను నియమించగా ఆయన ఈ నెల 9న జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే పోటీ చేసే అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ ప్రతినిధులు, నేరుగా తనకు 8143780890 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. పని దినాల లో రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో ప్రతీ రోజు మధ్యాహ్నం 12గంటల నుండి 1వరకు కలువొచ్చని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్‌ను ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జనగామ నియోజకవర్గానికి జనరల్ అబ్జర్వర్‌గా నియమింపబడ్డ ఐఏఎస్ అధికారి కె.రాజమణి ఎన్నికలకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తననను నేరుగా 8121278146 నెంబర్‌లో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సాయంత్రం 4 గంటల నుండి 5 వరకు తనను కలువొచ్చన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ బుస్సా శ్రీనివాస్ శనివారం డిసిసి కార్యాలయంలో పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బుస్సా శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ కంచె రాములు, మాజీ కౌన్సిలర్ చారబుడ్ల దయాకర్‌రెడ్డి, ఆకుల వేణుగోపాల్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా పరశురాములు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా యాసారపు పరశురాములును నియమిస్తూ టిపిసిసి రాష్ట్ర కో-ఆర్డినేటర్ నవీన్ పెట్టెం సూచనలతో జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ నియమించగా శనివారం నియామక పత్రాన్ని కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా పరశురాములు అందుకున్నారు. అనంతరం పరశురాములు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమించినందుకు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. తన నియామకానికి సహకరించిన పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సిద్దారెడ్డి, ఉడుత రవి తదితరుల అంచనామేరకు పనిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, బడికె కృష్ణ స్వామి, మాణిక్ ఎంపిటిసి దూడల సిద్దయ్య గౌడ్, ఎంపిటిసిలు మెరుగు బాల రాజు గౌడ్, సలేంద్రి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొమ్మూరి కూతురు, కోడలు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తరుపున శనివారం ఆయన కూతురు సాయి ప్రియాంక రెడ్డి, కోడలు దివ్య పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా శాఖ అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి నేతృత్వంలో 4వ, 22 వ వార్డుల్లో ప్రచారం చేసి ప్రతాప్‌రెడ్డి గెలుపుకు సహకరించాలని ఓటర్లను మహిళా నేతలు, ఆయన కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మంతి సుమలత, వేముళ్ల అరుణ, ముని బేగం, కూకట్ల సుజాత పాల్గొన్నారు.

యశస్విని గెలుపు కోసం విస్తృత ప్రచారం



నవతెలంగాణ-దేవరుప్పుల

పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం మండలంలోని సీతారాంపురం గ్రామంలోని శివాలయంలో పూజలు నిర్వహించి, గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీని, కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డిని భారీమెజారిటీతో గెలిపించాలని,కాంగ్రెస్ అధికారంలోకిరాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదని, కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రతన్ జీ, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేశ్, పులిగిళ్ల వెంకన్న, జహంగీర్, యూత్ నాయకుడు అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీహరికి మాదిగ ఉపకులాల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికే మాదిగల, మాదిగ ఉపకులాల సంపూర్ణ మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ కనకం రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరి దళితుల అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశాడని ఆయన పేర్కొన్నారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాడని నమ్మకం మాదిగల అందరికి ఉందని, లక్ష మెజారిటీ లక్ష్యంగా తాము పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ సర్పంచ్ తాటికాయల అశోక్, ఎస్సీ సెల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు తాటికాయల బాబు, గడ్డమీది కుమారస్వామి, చాడ కుమార్, చింతకింది జోసెఫ్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ నర్సింగం, మాజీ ఎంపిటిసి తాటికాయల ఎల్లయ్య, బొజ్జ సోమయ్య, తాటికాయల యాకయ్య పాల్గొన్నారు.

మూడోసారి అవకాశమిస్తే... రైతన్నకు 16వేల పెట్టుబడి సాయం

- ఐదేళ్లకోసారి వచ్చేటోళ్లకు ఓటేస్తే... ఆగమైతాం
- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఆర్ఎస్‌కు మూడో సారి అవకాశమిస్తే...పది వేలు ఉన్న పెట్టుబడి రైతుపెట్టుబడి సాయం 16 వేలు చేస్తామని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శనివారం ఉమ్మడి మండలంలోని కొత్తపల్లి, తాటికొండ, జిట్టెగూడెం, గార్ల గద్దతండా, ఫతేపూర్,క్రిష్టాజిగూడెం,పల్లగుట్ట, దేశాయితండా, నష్కల్ గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ రెడ్డి, పొన్నం శ్రీను, గుగులోత్ బిక్షపతి, జక్కుల రాజయ్య, రత్నాకర్‌రెడ్డి, తిరుపతి అధ్యక్షతన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ళ పాలనలో 24గంటల ఉచిత కరెంటుతో ఎక్కడా కూడా పంటలు ఎండిన పరిస్థితి లేదని, పథకం పొందని ఇల్లు లేదన్నారు. రాష్ట్ర ఆదాయం పెరిగిన కారణంగా పేదలకు పంచాలని ఉద్దేశంతో ఎన్నికల మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత కలదని, గ్యాస్ నుంచి 400లకే వంట గ్యాస్, తెల్ల రేషన్ కార్డు పై సన్నబియ్యం, ఆరోగ్యరక్ష పథకంతో రూ.5లక్షల బీమా, ఆసరా రాబోయే 5యేండ్లల్లో రూ.5016, వికలాంగులకు రూ. 6016వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటామన్నారు. ఎన్నికలొచ్చాయ్... చాలా పార్టీలొస్తాయ్...చాలా రకాలుగా మాట్లాడుతూ, అరచేతిలో వైకుంఠం చూపెడతారని, అమలయ్యే పథకాలు మేము చెప్తే, అమలుకు సాధ్యపడని హామీలతో మాయచేసి, మోసం చేసే మాటలని నమ్మొద్దని, కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక కేవలం 5 గంటల కరెంటు, రూ.1100 పెన్షన్ మాత్రమే ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన మనసులోని మాటగా కరెంట 24 గంటలు అవసరం లేదని, దుబారా అవుతూ, రైతులు సోమరులవుతున్నారని, వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడాడని,3గంటల కరెంటు సరిపోతుందా..? 24 గంటల కరెంటు కావాల్నా..? 24 గంటల కరెంటు కావాలంటే మళ్లీ కారు గుర్తుకే ఓటెయ్యాలని, తప్పిదారి చేతి గుర్తుకు ఓటు వేసామా కరెంటు కష్టాలు, మోటర్లు పేలిపోయి, కాలిపోయి, ఎండే పంటలతో పరేశ్ క్రితం ధర్నాలు చేసిన ఆ పరిస్థితి మనకు అవసరమా..? ప్రజలంతా ఆలోచించాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి, ఆశీర్వదించి, అవకాశమిస్తే ఎమ్మెల్యేగా నియోజక వర్గ ప్రజలకు సేవ చేస్తానని, వల్లభరాయుని చెరువు వై జంక్షన్, చాగల్ క్రాస్ నుంచి, తరిగొప్పుల వరకు డబల్ రోడ్డు, కింది గ్రామాలకు సాగునీరు అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ ఎడవెళ్లి క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన చైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సీనియర్ నాయకులు ఎన్.ఆర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిపి జగన్మోహన్ రెడ్డి, భూక్య సుధాకర్, పోగుల సారంగపాణి, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సర్పంచులు చల్లా ఉమాదేవి, లలిత, రూప్లా నాయక్, పుట్ట అంజనీ, రవీందర్ రెడ్డి, భూక్య తులసి భీమా, ఆనందం, స్వప్న, ఎంపిటిసిలు బెల్లపు వెంకటస్వామి, సాదం నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చిర్ర నాగరాజు, శ్యాం, వేల్పుల గట్టేష్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తుంది... ఆరు గ్యారెంటీలను ఇస్తుంది

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్‌లో నక్సలైట్లు ఉన్నారన్నావు ఆ పార్టీలోకి ఎట్లా పోయావు, నేను నలుగురు పిల్లలు కోసం హైదరాబాద్‌లో బిజినెస్ రీత్యా ఉంటున్న, నేను స్టేషన్‌ఘనపూర్‌లో ఉంటా డబ్బులు సంపాదించేందుకు రాలేదు, ప్రజా సేవ చేసేందుకు వచ్చా నన్ను ఆశీర్వదించండి అధికారంలోకి కాంగ్రెస్ వస్తుంది, ఆరు గ్యారెంటీ పథకాలు ఇస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర అన్నారు. శనివారం మండల పరిధిలోని నవాబు పేట, నెల్లుట్ల ,బండ్ల గూడెం లింగాలఘనపురం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని, మాకు ఇండ్లు కట్టేయలేదని,ఇక్కడ దళిత బంధు ఒకరికే వచ్చింది అది కూడా ఎంపిటిసికి మాత్రమే ఇచ్చారు. ఎమ్మెల్యే దత్తత తీసుకున్నారు తప్ప ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, ఆనాడు కాంగ్రెస్ హయాంలో నిర్మించినటువంటి చెరువులోకి ఈనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం జనగామ మున్సిపాలిటీ సంబంధించినటువంటి డ్రైనేజీ నీరును నవాబుపేట చెరువులో కలిపి సాగునీరుకు ఉపయోగపడాల్సినటువంటి నీరును వృథాచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన ఒక రైతుకు కూడా పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలులేవని, కొత్తగా రుణాలు ఇచ్చింది లేదు. ఆనాడు రైతులకు సబ్సిడీ పనిముట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీకు తప్పకుండా ట్రిడ్జిని నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ గ్రామానికి 6 గ్యారంటీలు అందేలా చూస్తానని పక్క ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేయిగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, దీలిప్ రెడ్డి, మండలాధ్యక్షులు శివకుమార్, అనిల్, సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, ధీకొండ రాజు, నీలం మోహన్, సదానందం, రాజిరెడ్డి,మండలనాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ సంకల్ప యాత్ర

- అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని లక్ష్మక్కపెల్లి రామన్నగూడెం బోడోనికుంట తండా, పెదబాయితండా గ్రామాల్లో శనివారం పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి యశస్విని ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గిరిజన బతుకులు మారాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచాతప్పకుండా పాటిస్తుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో, రాష్ట్రంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని పాలకుర్తి నుంచి ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ ను సాగనంపడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకివస్తే ప్రజలకు చేసే కార్యక్రమాలను గడపగడపకు వివరించారు.

తండోపతండాలుగా కాంగ్రెస్‌లో చేరిక

గ్రామాల్లో ప్రజలు యశస్విని ఝాన్సీ రెడ్డి రాకతో ప్రజలు తండోపతండాలుగా స్వాగతం పలకడంతో పాటు ప్రస్తుత వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచులు, యువకులు టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలో విసిగి చెందిన ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలోమండల, జిల్లా, స్థాయి నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రానికి చెందిన బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యువకులు ఏదునూరి నాగరాజు, లింగాల ఆదిత్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి శనివారం కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.చేరిన వారిలో ఆర్.భాస్కర్, జీ.కర్ణాకర్, ఆర్.కళ్యాణ్,బి.గణేష్, కె.బాచి, జీ.మధు గోపాల్, ఓ.కుమార్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుసరి గణపతి, కాటం కుమార్ స్వామి, ఎద్ద రాజు, బోయిని జంపన్న, ఉప్పల మధు, యాదగిరి ఉన్నారు.

ప్రజాదరణ పొందిన నాయకుడు ఎర్రబెల్లి

దేవరుప్పుల : పాలకుర్తి నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు భారీ మెజార్టీని అందించి రుణం తీర్చుకోవాలని కామారెడ్డిగూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డి గూడెంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటా ప్రచారం చేపట్టారు.కార్యక్రమంలో గిరి యాదవ్, దుద్దుల సత్తయ్య, చింత పరశురాములు, తాటిపెల్లి మహేష్, గాదరి శ్రీకాంత్, దుద్దుల భాస్కర్, కలకుంట్ల సతీష్, మర్రిపెల్లి వెంకటేష్, గుండె మహేందర్ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిక

కొడకండ్ల : మండలంలోని చెరువు ముందు తండా నిలిబండ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి, తీగల సందీప్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తమ్మడపల్లిలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు దొమ్మాటి మల్లేష్, వీరితోపాటు పలు పురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి వెంట సీని యర్ నాయకులు మొయిల రాజిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు - నగదు సీజ్



నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సరైన పత్రాలు లేకుండా నగదును తరలిస్తే సీజ్ చేస్తామని ఎస్సై జానోత్ వెంకన్న తెలిపారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు గార్ల-డోర్నకల్ మార్గంలో పోలీసులు శనివారం ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఎటువంటి పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న 64,320 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. ఆర్టీసిబస్సులు, కారులు, ఆటోలు ఇతర వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నియమావళి నిబంధనల మేరకు ప్రతీ వ్యక్తి 50 వేలకు మించి నగదు కలిగి ఉంటే సీజ్ చేస్తామని, నగదుకు సంబంధించి వివరాలు తెలియజేస్తే సీజ్ చేయమని అంతకన్నా ఎక్కువ డబ్బులు ఉంటే సీజ్ చేస్తామని చెప్పారు. అన్ని ప్రాంతాల రహదారుల పై నిఘా పెంచామని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి ఆధారాలు చూపిస్తే విచారణ జరిపి డబ్బులు తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్‌కి అండగా ఉంటాం

- పెదగాని కళావతి సోమయ్య



నవతెలంగాణ-తొర్రూరు

తమకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే శాసనసభ ఎన్నికల్లో అండగా ఉండి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తొర్రూరు నాయకులు పెదగాని సోమయ్య, కళావతి దంపతులు అన్నారు. తాజాగా బీజేపి పార్టీకి సోమయ్య దంపతులు రాజీనామా చేసి పాలకుర్తిలో జరిగిన కాంగ్రెస్ సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ తనకు రాజకీయ జన్మనిచ్చింది కాంగ్రెస్ అని అన్నారు. 1995లో కాంగ్రెస్ తరఫున సర్పంచ్‌గా, 2006లో తన సతీమణి పెదగాని కళావతినిసర్పంచ్‌గా గెలిపించుకోవడం జరిగిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవచేసేందుకు వచ్చిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలకు అండగా ఉండేందుకు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రంలోని వివిధ కులసంఘాలు భారీగా కాంగ్రెస్‌లో చేరాయి. ఇనుగుర్తి రజక సంఘం అధ్యక్షులు కొలిపాక నారాయణ, సట్ల రాంచందర్ ఆధ్వర్యంలో రజక సంఘం అధ్యక్షునితో సహా సభ్యులు, పాలకవర్గం 30 మంది శనివారం మహబూబాబాద్‌లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్డెరసంఘం అధ్యక్షులు పెద్ద ఇద్దయ్యతో సహా దాదాపు 30 మంది జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ

నవతెలంగాణ-మహబూబాబాద్

అవినీతి నిరంకుశ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు డోలి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శనివారం మానుకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15న కోదండరాం మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉద్యమకారులతో సమావేశం అవుతారని తెలిపారు. అదే రోజు సాయంత్రం డోర్నకల్ నియోజకవర్గం కొరివి మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. తెజస పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ఆదేశానుసారం రాష్ట్రంలో తెరాస నిరంకుశ పాలనకు చరమగీతం పాడడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు డోలి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు పిల్లి సుధాకర్, మాలోతు రవి నాయక్, ఖాజా పాషా, మాలోతు గణేష్, నూనావత్ రామన్, సురేష్, సాయి, శంకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ గౌడ సామాజిక వర్గం



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని11, 12, 13, 14, 15 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ గౌడ, ఎస్సీ, రజక, సామాజికవర్గం మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో 500కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. శనివారం మరిపెడలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ డోర్నకల్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీలు గంధసిరి అంబరీష,గంధసిరి అండమ్మ కృష్ణమూర్తి,పెద్దగౌడ-గంధసిరి రాములు, గంధసిరి వీరన్న, గంధసిరి చొక్కం, గంధసిరి అయోధ్య, గంధసిరి భద్రయ్య, గంధసిరి బిక్షపతి, సుమారు 150 కుటుంబాలకు చెందిన గౌడ , రజక, ఇతర బీసీ,కుటుంబ సభ్యులు బిఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. డోర్నకల్‌లో 30 సంవత్సరాలుగా పాలిస్తున్న రెడ్యానాయక్ ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి అఫ్జర్ పాషా, నాయకులు అజీజ్ పాషా, భాష్పాంగ్ రవికుమార్, తదితరులు ఉన్నారు. మరో 500 కుటుంబాల సభ్యులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది నేనే

- మంత్రి, టీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది నేనే అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని కంటయపాలెం, గుర్తూరు ఖానాపురం అమ్మాపురం, జీకే తండా, అచ్యుతాండ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామాలలో డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మలతో కుంకుమ దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామంలోని వాడవాడల కలియ తిరుగుతూ పిల్లలను వృద్ధులను పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది నేనే అని అభివృద్ధి చేశాను కాబట్టే మళ్లీ ఓటు అడగడానికి వచ్చానని అన్నారు. ముందుగా కంటయపాలెం గ్రామంలో చెరువును సుందరంగా తీర్చిదిద్దాను అని, ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మించడంతోపాటు కంటాయపాలెం నుండి కస్నా తండా వరకు బీటీ రోడ్డు రోడ్డుతో పాటు కులసంఘాలకు, దేవాలయాలకు నిధులు మంజూరు చేయించాను అని అన్నారు. గత పాలకులు తట్టెడు మట్టి కూడా పోయే లేదని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థిగా వచ్చి పోవాల్సిందే అని అమెరికాలో గ్రీన్ కార్డు హోల్డర్ కాబట్టే ఇక్కడ శాశ్వతంగా ఉండే పరిస్థితి లేదని, కరోనా సమయంలో నా సొంత ఖర్చులతో కోట్లు ఖర్చుపెట్టి నా ప్రాంత ప్రజలను బతికించుకున్న అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇప్పుడు వచ్చి ఏవేవో అబద్ధాలు మాయ మాటలు చెబుతున్నారు వాళ్ళందరికీ ఒకటే చెప్తున్నా దమ్ముంటే నాతో రండి పాలకుర్తి నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదు అని నిరూపించండి అని సవాల్ విసిరారు. అలాగే గుర్తూరు అమ్మాపురం గ్రామాలలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో నియోజకవర్గాన్ని నాలుగవ స్థానంలో నిలిపిన ఘనత తనదే అని 15 ఏళ్లగా దయాకర్ రావు అంటే ఏమిటో మీ అందరికీ తెలుసు అని అన్నారు.

ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ దయాకర్ రావు 24 గంటలు మనకు ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండే వ్యక్తి, అందుకే సరియైన ఆలోచన తోటి ఓటు విలువ తెలుసుకొని అభివృద్ధి చేసిన మీ దయన్న నే గెలిపించాలని కోరారు. మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకులకు సొంత డబ్బులతో డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించి భద్రత కోసం ఇన్సూరెన్స్ చేపించాను అని, కుల సంఘాల చేతివృత్తుల వారికి ఆర్థికంగా కష్టకాలంలో ఆదుకున్నాను అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పసుమర్తి సీతారాములు, ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్, పల్లె దేవమ్మ, సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, కడెం యాకయ్య లింగాల వెంకటనారాయణ గౌడ్, ఈదులూరి వెంకన్న, బాలకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

అభివృద్ధి చేస్తా... ప్రజలకు అండగా ఉంటా - కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-గూడూరు

అభివృద్ధి చేస్తా... ప్రజలకు అండగా ఉంటా... ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండలంలోరాళ్లవాగు దస్రు తండా, లైన్ తండ, వంపు తండ, కొమ్ములవంచ, సీతానగరం, ఆదివారంపేట, తండభూపతిపేట, చిన్న ఎల్లాపూర్, కారంపొడి తండ, హము తండ, లక్ష్మణ్ తండ, వెంగంపేట, పొల్ల తండా, శకుతండా, కోబల్ తండ, మూడు గుడిసెల లైన్ తండా, బండల గడ్డ తండ, మర్రి మిట్ట, తోట దస్రు తండాలలో ఉదయం నుండి రాత్రి వరకు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ప్రచారానికి వచ్చిన మురళి నాయక్ గ్రామాలలో తండాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మను మర్చిపోవద్దన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుందని, కెసిఆర్ కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ప్రచారంలో ఆయా గ్రామాలలో పేరుకపోయిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని గెలిచిన వెంటనే విడతలవారీగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి, చిట్టె వెంకన్న,యాకుబ్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, కె.రమణరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బొల్లికొండ మధు, వాంకుడోత్ కొమ్మలు, అరెమ్ వీరస్వామి, ఎడ్ల నరేష్ రెడ్డి, శివ,పూజారి శంకర్, మహేందర్, గోపిశెట్టి శ్రీనులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గంగారం

మండలం కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా నాయకులు గిరగాని శంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం జంపయ్య ఆధ్వర్యంలో పెద్దఎల్లాపురంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడుగా జున్నుఅశోక్, ఉపాధ్యక్షుడిగా మాదారపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల కేశవులు, కోశాధికారి బాలగాని రాములు, అధికార ప్రతినిధి బాలగాని కరుణాకర్, సహక సహ కారదర్శి వినీపులు ఎన్నుకున్నారు.

IN COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI
HMOP.NO. 166 OF 2021

Between:
Marepalli Naganjani, ...Petitioner
And
Marepalli Vidyasagar ...Respondent

NOTICE TO RESPONDENT

To,
Marepalli Vidyasagar,
S/o late M.Ramakrishna Sastry, Hindu, aged about 47 years,
C/o A. Ramachandra,
Besides Radha Krishna Statue, Torrooru Road, Mahabubabad post, Mahabubabad District.
Aadhar No: 4569 4568 6544
Cell No: 9845684136.

The above petition stands posted for your appearance on 20-11-2023 at 10:30 A.M either in person or through counsel else the matter will be decided exparte.

Advocates for Petitioner
D.L.R.BALAKRISHNA SATYAM, LL.M.
V.K.SARATHBABU, MBA.,B.L.
CH.V.B.MURALIKRISHNA, LLB.,
Advocates
Standing Counsel, State Bank of India
D.No. 13-5-558
TATA Nagar, TIRUPATI
Cell : 9290705268

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 252 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, Age: 38 Years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Mr. Kampalli Tirumala Rao, & Others
To
Opponent No.2. Bollu Venkanna, S/O. Narasaiah, Age: 42 years, OCC: Asst.Branch Manager at Khammam Branch, R/O.H.No.2-53/D, Kommulavancha Village, Narasimhulapeta Mandal, Warangal District.
Opponent No.4. Gunda Ravi, S/O. Babu, Age: 37 years, OCC: Collection Incharge in Khammam Branch, R/O. H.No. 1-161, Chinthakani Village & Mandal, Khammam District.
Opponent No.5. Bandela Kalyan, S/O. Anand, Age: 27 years, OCC: Collection Incharge in Khammam Branch, R/O. H.No.1- 42, Kodumuru Village, Chinthakani Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.21,085=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to **05.12.2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 260 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, V.Madhukar S/o Kasiviswanadam, Age: 38 Years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Mrs. Bollu Hymavathi, & Others
To
Opponent No.1. Bollu Hymavathi, W/O. Venkanna, Age: 35 years, OCC: Housewife, R/O. Kommulavancha Post, Narasimhulapeta Mandal, Warangal District.
Opponent No.2. Bollu Venkanna, S/O.Narasaiah, Age: 43 years, OCC: Asst.Branch Manager, Kapil Chit Funds, Khammam Branch, Khammam, R/O. Kommulavancha Post, Narasimhulapeta Mandal, Warangal Dist.
Opponent No.6. Choudam Thirupathi Rao, S/O. Venkateswarlu, Age: 35 years, OCC: Manager, Kapil Chit Funds, Gandhichowk Branch, Khammam, R/O.Cheruvu Madharam village & Post, Nelakondapalli Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.25,977=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to **05.12.2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

7
నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హార్ రావు



కాంగ్రెస్ పార్టీలో చేరికలు పర్వం ఆగడం లేదు. బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ముఖ్యంగా యువకులు రోజు రోజుకు వందలాది మంది హస్తం కండువాలు కప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికల జాతర గత వారం రోజులుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. హస్తం గూటికీ చేరినవారికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానిస్తున్నారు. శనివారం మండలంలోని బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు అజ్మీర్ నవీన్ 50 మంది యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, మండల ఎంపీపీ మలహర్‌రావు, జడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ బానోత్ రాజు నాయక్ , రాష్ట్ర మత్స్యశాఖ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, బానోత్ కిషన్ నాయక్, నాయకులు అజ్మీర రాజు నాయక్, పొలం సమ్మయ్యలు పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పాటుపడుతాం

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హార్ రావు

ముదిరాజ్ ల సంక్షేమం కోసం పాటు పడతామని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన తెలంగాణ ఫిషరీస్ డిపార్ట్మెంట్ చైర్మన్ పిట్టల రవీందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆనాడు సొసైటీలు ఉన్నా సక్రమంగా నడువలేదని, చెరువుల వద్ద ఎస్సీలతో గొడవలు జరుగుతుండేవని ఆయన గుర్తు చేశారు. మంథని లాంటి ప్రాంతంలో అయితే ఏకంగా అద్భుతాలే చోటు చేసుకున్నాయని, సొసైటీల చెరువులను బ్రాహ్మణులు లీజుకు ఇచ్చిన చరిత్ర ఉందని, ఇలాంటిది దేశంలో ప్రపంచంలో ఎక్కడా ఉండదన్నారు. ఈ విషయాన్ని ఎవరూ గమనించలేని స్థితిలో ఉన్నామని, ఇంత అనాగరికత ఎక్కడా ఉండదన్నారు. చెరువులు మన ఆదీనంలోఉన్నా చేపలు వేసుకోవడానికి బ్రాహ్మణులు లీజుకు ఇచ్చేవారన్నారు. ఎక్కడైనా చెరువులు సొసైటీ ఆధీనంలోనే ఉంటాయని, సొసైటీ ఆధీనంగా లేని చెరువులను అక్కడి గ్రామపంచాయతీలు వేలం పాట ద్వారా లీజుకు ఇస్తారన్నారు. ఈ క్రమంలో తన భార్య పుట్ట శైలజ సర్పంచ్‌గా అయిన తర్వాత ఆ చెరువులను సొసైటీలకు అప్పగించామన్నారు. మోసం చేసిన వాళ్లను మనం గుర్తించకపోతే మళ్లా మోసం చేయడానికి వస్తుంటారని, అలాంటి కాంగ్రెస్ మళ్లీ మన ఓట్ల కోసం వస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు అవసరం లేదని,కేవలం ఓట్లు ఉంటే చాలని ఎద్దేవా చేశారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉన్నామని, ముదిరాజ్‌లు ఐక్యతతో ముందడుగు వేయాలన్నారు. మన బిడ్డల రేపటి భవిష్యత్ కోసం ఆలోచన చేసి తనను ఆదరించి ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మారావుపేట పరుశురాంపల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం టీపిసిసి సభ్యుడు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు చేరిన వారిలో గుంటుక శ్రీశైలం, ఉడుత రాజు, ఉడుత సాంబయ్య, మునుక రాజయ్య, ఓబిసి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు నారగాని ఎల్ల స్వామి గౌడ్, బిఆర్ఎస్ రెండో వార్డ్ మెంబర్ మాడ లింగయ్య, దండవేణి రవిలు ఉన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ తాళ్లపల్లి భాస్కరరావు, ముదిరాజ్ సభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్ ఆకుల సదానందం, ఆకుల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు కోడారి బాబు యాదవ్, మండల రైతు విభాగం అధ్యక్షులు చింత రెడ్డి సమ్మిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఉడుత రవీందర్, సీనియర్ నాయకులు జూలకంటి సంపత్ రావు వీరగోని రాజు తదితరులు పాల్గొన్నారు



అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేశా: ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర



నవతెలంగాణ-టేకుమట్ల

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.వేలకోట్ల నిధులు తీసుకువచ్చి అహర్నిశలు కృషి చేశానని మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవపూర్, గర్మిళ్లపల్లి, వెలిశాల, రామకష్టాపూర్ బుర్నపల్లి, ద్వారక పేట, వెంకట్రావుపల్లి గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న గండ్ర వెంకట రమణారెడ్డి కి కోలాట బృందాలు , మహిళలు, బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల కొరకు గ్రామాలలోకి వచ్చే మాయదారి పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోకూడదన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీ ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామాల ప్రజలు రచ్చబండల వద్ద చర్చ పెట్టుకోవాలని ఏపార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుంది, ఏ పార్టీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు ఆలోచన చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. తెలం గాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మరొకసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఆయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: కాంగ్రెస్ అభ్యర్థి జీఎస్ఆర్


నవతెలంగాణ-రేగొండ

పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ భూలపల్లి ఎమ్మెల్యేఅభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని జూబ్లీ నగర్, రామన్నగూడెం తండా, రావులపల్లి నారాయణపురం పెద్దంపల్లి, గడిపల్లి, రేగొండ, రంగయ్యపల్లి గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా దీవెన యాత్ర ఆ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆయా గ్రామాల్లో తిరుగుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు పర్యాలు ఓటమి చెందిన వ్యక్తిగా మీలో ఒకరిగా ఒకసారి నాకు అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే కళ్ళల్లో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకొని మీ అభివృద్ధి ధ్యేయ



ంగా పనిచేస్తానన్నారు. మీ కుటుంబంలో పెద్ద కొడుకులా ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపం చుకుంటానని, నాకు ఎలాంటి వత్తి వ్యాపారాలు లేవని, మీకు సేవ చేయడమే నా అదష్టంగా భావిస్తానని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా నన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కానుకగా ఈసారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసి కానుకగా ఇవ్వాలని ఆయన కోరారు. భూపా లపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేవేయడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తన గెలుపు కొరకు గ్రామంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయా లని కోరారు. ఈకార్యక్రమంలో నాయ కులు కాసర్ల రామ్‌రెడ్డి డాక్టర్ సాంబశివరావు, పున్నం రవి, అప్పం కిషన్, సర్పంచ్ గైకోటి సునితా రవి, గూటో జు కిష్టయ్య, లింగంపల్లి రామారావు, మేకల భిక్షపతి, పట్టేం శంకర్, కొలెపాక సాంబయ్య, బండారి దేవేందర్, బోయిన వినోద్, బొట్ల సుధాకర్, రత్న సురేష్, ఎడ్ల మల్లారెడ్డి, బొజ్జం రవి, సాం బయ్య ఏనుగు రవీందర్ రెడ్డి, బానోత్ రవీందర్, గండి తిరుపతి, ఆసాలా కిషన్ రావు, పొన్న గంటి బ్రహ్మం, దాట్ల రాజు అనిల్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలి.. సంక్షేమ పథకాల గెలిపిస్తాయి: జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-రేగొండ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి చేసిన వారికే ప్రజలు మరో సారీ పట్టం కట్టాలని వరంగల్ రూరల్ జెడ్పీ చైర్ పర్సన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకోడపాక, బాలయ్యపల్లి, విజయ పల్లి , రాజక్క పల్లి, గోరికొత్తపల్లి, గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరై గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ మహిళ సోదరులకు బొట్టుపెట్టి ఓటు అడిగారు. రానున్న ఎన్నికల్లో గండ్ర వెంకటరమణ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గ్రామాల్లోని ప్రతి గడపగడపకు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి రమణారెడ్డి గెలుపు కొరకు ప్రతి గ్రామంలో కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి సాయిని విజయముత్యం, పీఎసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, సర్పంచ్‌లు గుండు బుచ్చమ్మ, సాంబయ్య, ఐలయ్య, బుర్ర భాగ్యలక్ష్మి అశోక్, ఎంపీటీసీలు జూపాక రమేష్ , హమీద్, గుండు సదానందం, తిరుపతిరావు, కునూరు సదానందం, మోహన్ రావు, నీలాంబ్రం, శైలజ రెడ్డి, లక్ష్మణ్ జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బందు డబ్బులు వడ్డీతో సహా చెల్లించాలి

సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్

నవతెలంగాణ-వాజేడు

వాజేడు వెంకటాపురం మండలాల్లో ఎమ్మెల్యే పోదేం వీరయ్య అయన అనుచరులు దళిత బంధుపేరుతో వసూలు చేసిన మొత్తం డబ్బులు వడ్డీలతో సహా తిరిగి చెల్లించాలని, అలాగే బీసీ బంధు పేరుతో బీఆర్ఎస్ వసూలు చేసిన డబ్బులు కూడా తిరిగి చెల్లించాలని లేకుంటే ఈ రెండు మండలాల్లో ఎన్నికల ప్రచారంలో ప్రజా నిరసనను ఎదుర్కొనవలసి వస్తుందని, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు.వాజేడు మండలం పాయబాట్ల గ్రామంలో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో వారు ప్రసంగించారు. అత్యంత నిరుపేదలేన బడుగు, బలహీన జీవులు దళిత, బీసీలను కూడా వదిలిపెట్టకుండా పర్సంటేజీలు దండుకోవడం అత్యంత హేయమైన చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈరాజకీయ



నాయకులకు డబ్బులు చెల్లించిన పేదలంతా వడ్డీలు కట్టి డబ్బులు తెచ్చి ఇచ్చారని వారు గుర్తు చేశారు. అందుకే వారికి డబ్బులు వడ్డీలతో సహా చెల్లించాలని వారు కోరారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వారని కాకుండా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్యను భద్రాచలం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివరావు, ఎండీ దావూద్, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, పొదిళ్ళ చిట్టీ బాబు, గొంది రాజేష్, గ్యానం వాసు, కుమ్మరి శ్రీను, వంకా రాములు, గఫూర్, జజ్జరీ దామోదర్, దేవయ్య, బచ్చల కృష్ణబాబు, సౌమ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి: డీఎస్పీ రవీందర్

నవతెలంగాణ-తాడ్వాయి

ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ములుగు డీఎస్పీ రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాజీ మిలిటెంట్లు, లొంగిపోయిన మావోయిస్టులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ఎలాంటి అసాంఘిక శక్తులకు తావివ్వకుండా చూడాలని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక శక్తులు ఎవరైనా కంటపడితే దగ్గర్లోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటును వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ మాజీ మిలిటెంట్లు, లొంగిపోయిన మావోయిస్టులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 30వ తేదిన జరుగబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాన్ని శనివారం పోలీసు, సాధారణ, వ్యయ పరిశీలకులు అమిత్ కుమార్, అభయ్ నందన్ అభస్తా, కౌశిక్ రాయ్ లు భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, కలెక్టర్ భవేశ్ మిశ్రా తో కలసి పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను, అనువైన వసతి ఏర్పాటును , కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అవసరమైన చోట సీసీ కెమెరాలు, లైటింగ్, ఫాన్స్ , బ్యారికేడ్లు, పార్కింగ్ వసతులు , ఇతర సౌకర్యాల గురించి ఎస్పీ, కలెక్టర్ పరిశీలకులకు వివరించారు . కౌంటింగ్ కేంద్రాలలో, స్ట్రాంగ్ రూం ల దగ్గర ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్డిఓ రమాదేవి పాల్గొన్నారు.

నిబంధనల మేరకే ఎన్నికల ప్రచారం నిర్వహించాలి: కలెక్టర్ భవేష్‌మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఎన్నికల కోసం పోటీలు పడే అభ్యర్థులు నిబంధనల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాల్ పల్లి సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా, ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్ లతో కలిసి పోటీపడే అభ్యర్థులు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ టీమ్ ల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని, 13న నామినేషన్ల స్క్రుటిని ఉంటుందని, నవంబర్ 15 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ 80 ఏళ్ల పై పడ్డ వృద్ధులకు, దివ్యాంగులకు ,కోవిడ్ పేషెంట్లకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, దీనికోసం భూపాలపల్లి దాదాపు 144 మంది దరఖాస్తు చేసుకున్నారని, రిటర్నింగ్ అధికారి ద్వారా వీరి వివరాలు రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. నవంబర్ 18న బ్యాలెట్ పేపర్ ముద్రణ జరుగుతుందని, అనంతరం రిటర్నింగ్ అధికారి సదరు ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించేందుకు బందాలను వీడియోగ్రఫీ తో కలిపి పంపుతారని, రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం



హాజరు కావచ్చు అని కలెక్టర్ తెలిపారు. భారత్ ఎన్నికల కమిషన్ 13 రకాల అత్యవసర సేవా విభాగంలో పనిచేసే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించిందని వీరి కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఒక తేదీని నిర్ణయించి, ఆరోజు పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదరు వివరాలు రిటర్నింగ్ అధికారి అందజేస్తారని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, వీరి వివరాలను సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని అన్నారు. . ఎన్నికల సమయాలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉండే ఫిర్యాదుల పరిష్కారానికి సి విజల్ యాప్ ను విస్తతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్ ఎవరికి తెలియదని, వివరాలు గోప్యంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల పర్యవేక్షించేందుకు ఎన్నికల సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా ఫోన్ నెంబర్ 8977550382 , ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్ ఫోన్ నెంబర్ 8977550383, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్ ఫోన్ నెంబర్ ఫోన్ నెంబర్ 8904828129ల నందు అందుబాటులో ఉంటారని, ఏమైనా సమస్యలు, ఫిర్యాదు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ కోసం సమీకత కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏదైనా సందేహాలు ఉంటే 08713293371 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలు, సభల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం సమీకత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్/ మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ లను, అంబేద్కర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్ అభయ నందన్ అబస్త, పోలీస్ అబ్జర్వర్ అమిత్ కుమార్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ కౌశిక్ రాయి జిల్లా ఎస్పీ కిరణ్ కరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, పోటిలో ఉన్న అభ్యర్థులు, వివిధ టీం లోని అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పగడ్బంధీ ఏర్పాట్లు



కలెక్టర్ ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పగడ్బందీ ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు అంజన్ చక్రబోర్తి, ఎన్నికల వ్యయ పరిశీలకులు వాగీష్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి గౌస్ ఆలంల తో కలసి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ నోడల్ అధికారులు, టీమ్ ల అధికారులతో ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్ల గురించి సిద్ధం చేసిన పటిష్ట ప్రణాలికను ఎన్నికల పరిశీలకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని 303 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఈవిఎం ల మొదటి రాండమైజాషన్, పోలింగ్ సిబ్బంది శిక్షణ పూర్తయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 9 ఎఫ్ఎస్టీ, 10 ఎస్ఎస్టి, 8 వివిస్టి బందాలను షిఫ్టుల వారీగా నిత్యం గట్టి నిఘా ఉంచుతూ ఎంసిసి పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి ధన, వస్తూ రవాణా జరుగకుండా చర్యలు తీసుకొంటు ఇప్పటికే 7 లక్షల 33 వేల రూపాయలు సీజ్ చేశామని అన్నారు. జిల్లా కాలెక్టరేట్ లో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 328, సి విజిల్ ద్వారా 50, సోషల్ మీడియా ద్వారా ఎన్నికలకు సంబంధించి న వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా చేపట్టి జిల్లాలోని 302 పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునే విధంగా చూస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పండుగగా ఎన్నికలను పారదర్శకంగా పవిత్రంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి అంశానికి సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశిత మార్గదర్శకాలు సూచించిందని, వాటిని తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు జిల్లాలో నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం నమోదు చేయడం జరుగుతుందని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సైతం అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వీడియో, ఆడియో లకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ సెల్ ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, డి ఎస్ వెంకన్న, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ సదానందం, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలతో అందరికీ సంక్షేమం

నవతెలంగాణ -మహాముత్తారం

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలతో ప్రజలందరికీ సంక్షేమం సాధ్యమవుతుందని డిసిసి కార్యదర్శి తూటి భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలోని బోర్ల గూడెం గ్రామంలో డిసిసి కార్యదర్శి తోటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో. బిసి సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, మాజీ ఎంపిటిసి వావిళ్ళ పాపయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు,నవారం, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మల్హార్‌రావు:



మండల కేంద్రమైన తాడిచర్లలో తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరు గ్యారెంటీ కార్డులతో గడప గడపకు శనివారం భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ప్రజల నుంచి ఊహించని రీతిలో స్పందన వస్తోంది .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షడు కేశారపు చంద్రయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, వార్డ్ మెంబర్లు మేనం సతీష్ ,కుంట సది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యం అవుతుందని బీఆర్ఎస్, బిజెపి పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, గండ్ర సత్తన్న చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, సీనియర్ నాయకులు, బుర్ర కొమురయ్య పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు ముంజాల రవీందర్‌గౌడ్, దాట్ల శ్రీనివాస్, చల్లా రేణుక, కురుమిళ్ళ రజితశ్రీనివాస్, ఉడుత సరోజన రాయమలు, ఎంఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.





బీఆర్ఎస్‌లో చేరిన బసవరాజుపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన యువకులు శనివారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారు బానోత్ మధుకర్,



కుక్కముడి నవీన్, కోలుగురి విష్ణు, కుక్కముడి అజీత్, కుక్కముడి అజయ్, బానోత్ హరిలాల్, భూక్య అఖిల్, బానోత్ జైపాల్, తదితరులు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ చెరుకు కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు మార్త శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఐలోని రాంచంద్రారెడ్డి, దాసరి రాములు, నిమ్మ సంపత్, గట్టు రమేష్, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, హర్ష గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నుండి భీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి: ఏఎస్పీ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రజలు తమ ఓటు హక్కును నిర్భ యంగా వినియోగించు కోవాలని స్థానిక ఏఎస్పీ సంకీర్త్ తెలిపారు. శని వారం మం డలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో పోలీ సుల ఆద్వర్యంలో ప్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్పీ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ఈసం దర్భంగా జరిగే పోలింగ్‌లో ప్రజలను వారి ఓటు హక్కును స్వతంత్ర్యంగా ఎటు వేయాలో ఆలోచిం చుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీఓటు మీ భవిష్యత్‌ను నిర్ణయి స్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో పల్లెల్లో నివసించే ప్రజలు అంసాఘిక శక్తులకు భయపడకుండా పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐ మండల రాజు, ఎస్సై గుర్రం కష్ణప్రసాద్, సీఆర్‌పీఎఫ్, సివిల్, స్థానిక సర్పంచ్ చేల లక్ష్మి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది: కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓటమి భయంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీకి కాంగ్రెస్‌లో మాజీ నక్సలైట్లు ఉన్నారని ఫిర్యాదు చేశారని కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, బుర్ర కొమురయ్య, ముంజాల రవీందర్‌లు ఆరోపించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో మాజీ నక్సలైట్లు బీఆర్ఎస్ పార్టీ నుండి బెదిరించి పార్టీలు మార్పిస్తున్నారని ఆరోపించడం సరైంది కాదని, బీఆర్ఎస్ పార్టీలోనే మాజీ మావోయిస్టులు ప్రజాప్రతి నిధులుగా మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో అధికార పార్టీ అండదండలతో దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి చౌకబార్ దిగజారుడు రాజకీయాలు చేయరాదని, ఓటమి భయంతోనే ఇలాంటి ఆరోపణలు అధికార పార్టీ నాయకులు చేస్తున్నారని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గండ్ర సత్యనారాయణరావును భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ- మహదేవపూర్

కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పూతల శ్యామ్ సుందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు, పెద్దపెల్లి జడ్పీ చైర్మన్,మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు -గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కమిటీ ఇంచార్జ్ సెగ్గం రాజేష్, మద్దులపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోతుల తిరుపతి, మహాదేవపూర్ మండల మహిళ మాజీ అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, కాళేశ్వరం సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, చంద్రుపెల్లి సర్పంచ్ జాడి సురేందర్, మహాదేవపూర్ మండల ఉపాధ్యక్షులు కొండగొర్ల సంతోష్, మండల కో ఆప్షన్ మెంబెర్ఎండి. మసూద్ అలీలు పాల్గొన్నారు.

ముకునూర్, పలిమెలలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ఉమ్మడి మండలం ముకునూర్‌లో పలిమెల మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, మహదేవపూర్ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈకార్య క్రమంలో ముకునూర్ మాజీ సర్పంచ్ వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దండెల రాజేందర్ , నెన్నల గట్టయ్య, ఎండి కలీం, దాగం గణేష్, అమీర్ ఖాన్, మాజ్ మియా, నార పవన్, బండారి దినేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు..

మంథని బీఆర్ఎస్ పార్టీకి షాక్.. కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ ముఖ్యనా యకులంతా శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పలుగుల మాజీ సర్పంచ్ గ్రామ ఉపాధ్యక్షులు మచ్చ రాజయ్య, మహిళా అధ్యక్షురాలు మచ్చ మల్లికలతో పాటు రాగం మహేష్, కోశాధికారి, గోనె రాజయ్య, ప్రధాన కార్యదర్శి బర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాలిశెట్టి సంతోష్, ముత్యాల సురేష్, పిట్టల రాజు, చిట్యాల శంకర్, పూతల శేఖర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉప సర్పంచ్, గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్, అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య, సింగల్ విండో డైరెక్టర్ వడ్లకొండ సమ్మయ్య, ఒద్ది చంద్రయ్య, మహదేవ్‌పూర్ ఎస్సీ సేల్ ఉపాధ్యక్షులు గారే శంకర్, లేతకారి శంకర్, మంద సంతోష్, భూపాలపల్లి జిల్లా యూత్ కన్వీనర్ నాగేష్, మహిళా ఉపాధ్యక్షులు ముత్యాల లక్ష్మి, పసుల రాజబాపు జిల్లెల సంతోష్‌ల అధ్యర్యంలో మం థని ఎమ్మెల్యే దుద్దిళ్లశ్రీధర్ బాబు కం డువా కప్పి ఆహ్వానించారు. . ఈకార్య క్రమంలో మహదేవపూర్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి జీఎస్ఆర్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండల కేంద్రానికి చెందిన అధికార బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి నాయ కత్వంలో సుమారు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకత్వంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. సబ్బండ కులాల హక్కుల సాధన కోసం సాధించుకున్న తెలం గాణలో కల్వకుంట్ల కుటుంబం అధికార పీఠం ఎక్కి తెలంగాణ సంపదనంతా దోచుకుంటూ రాష్ట్రంలోని యువతను నిర్వీర్యం చేస్తూ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా విద్యార్థి, యువకులను తాగు బోతులుగా మార్చుతూ ప్రశ్నించే తత్వం నుండి బానిసలను చేసుకుంటున్నా వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎల్దండి శేఖరయ్య, ఎల్దండి రాజు, ఎల్దండి వెంకటేష్, ఎల్దండి నారాయణ, ఎల్దండి అంకూస్, నాగలగాని రాజు, గైకోటి శ్రీనివాస్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్ళపల్లి టౌన్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, నాయకులు గుం డారపు తిరుపతి, మోటే కిషన్ రావు, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

మహదేవ్‌పూర్:

సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల గట్టయ్య, జనగామ చంద్రయ్య,సూరం మహేష్‌లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈకార్య క్రమంలో సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా రమేష్ రెడ్డి, ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ముల్కల శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తేశ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చల్లా శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సుందర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీను , గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు మేకల శంకరమ్మ, ఉపాధ్యక్షురాలు లక్ష్మి , వార్డ్ మెంబెర్ చల్లా మహేష్, మాజీ సర్పంచ్ మల్లయ్య, సీనియర్ నాయకులు రత్న మహేష్‌రెడ్డి, రవీందర్, చల్లా మహేష్, నాగుల బాపు ఒడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మహాముత్తారం



నవంబర్ 30 జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు గెలుపే లక్ష్యంగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. శనివారం మహాముత్తారం మండలం లోని యమన్ పల్లి, ములుగుపల్లి, రేగులగూడెం గ్రామలల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ను ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దూలం మల్లయ్య గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిదురాల దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్, అనిల్ రెడ్డి, ప్రచార కమిటీ కో కన్వీనర్ పక్కల రాజబాబు, జాటోట్ కిరణ్, శ్యామ్ లాల్, స్థానిక సర్పంచ్ రత్నం బక్కయ్య, మూడెత్తుల రవి,మాజీ ఎంపీపీ రత్నం కిష్టయ్య,తెలంగాణ వెంకటేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షులు అట్టెం చంద్రయ్య, వార్డు సభ్యులు పంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సకల సంక్షేమం

మల్హార్‌రావు:



బీఆర్ఎస్ గెలు పుతోనే సకల జనులకు సంక్షేమ పథకాలు అందు తాయని మండల బీఆ ర్ఎస్ నాయ కులు అన్నారు. మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం మండలంలోని కొయ్యూర్, దుబ్బపేట, చిన్నతూండ్ల గ్రామాల్లో గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేశారు. కే. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ చేప్యాల రామారావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తాజాద్దీన్, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,దుబ్బపేట సర్పంచ్ లు సిద్ది లింగమూర్తి, అజ్మీరా ప్రమిలా రాజునాయక్,పులిగంటి మమత నర్సయ్య, నాయకులు శేఖర్, రమేష్, రవి, లక్ష్మీ నారాయణ, సాగర్, నరేశ్, బాపు, నాగరాజు, పులిగంటి రాములు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

మరో ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ -ములుగు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన ములుగు జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలానికి చెందిన పోరీక విశ్వేశ్వర్ (18) తన మిత్రులతో కలిసి మల్లంపల్లి నుంచి ములుగు వస్తున్న క్రమంలో జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి లారీని ఢీకొట్టగా విశ్వేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇద్దరు మిత్రులు సిద్ధిరాల మనోజ్, కూలెపాక వినయ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితిని గమనించిన బాటసారులు 108 సమాచారం అందించి, ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీంతో ప్రధమ చికిత్స అందించిన అనంతరం మనోజ్, వినయ్ లను మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. విశ్వేశ్వర్ మతదేహాన్ని మార్చరీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా హాస్పిటల్ కు చేరుకొని కుటుంబ సభ్యులు రోధించిన తీరు పలువురిని కంటతడికి గురిచేసింది. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని ములుగు సిఐ మేకల రంజిత్, ఎస్సై వెంకటేశ్వర్, సతీష్‌లు పరిశీలించి ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించారు.

ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ -మహాముత్తారం

ఓటర్లు ఎలాంటి ఒత్తిడిలు లేకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని అబ్జర్వర్ జనరల్ శ్రీధర్ గౌడ్ ఐఏఎస్ కోరారు. నవంబర్ 30 న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం మహ ముత్తారం మండల పరిధిలోని కోర్లకుంట గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శ్రీధర్ గౌడ్ ఐఏఎస్ సెంట్రల్ అబ్సర్వర్ ఆకస్మికంగా తనఖీ చేసి ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో అన్ని గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు సరిగా ఉండాలని పోలింగ్ శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడాలని ఆయన సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ డి.శ్రీనివాస్, ఎంపీడీవోపెద్ది ఆంజనేయులు ఎంపిఓ ఎం.శ్రీనివాస్‌రావు, ఎస్సై సుధాకర్, పంచాయతీ కార్యదర్శి బాపు, బీఎల్ ఓ ప్రతిభ, గ్రామ పంచాయతీ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిపేందుకు చర్యలు: సీఐ శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేసినందుకు చర్యలు చేపడుతున్నట్లు పస్రా పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూతులను ఎస్ఐ షేక్‌మస్తాన్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా సిఐ శంకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని గాంధీనగర్, పాపాయి పల్లి, దుంపెల్లిగూడెం, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఈక్రమంలో పోలింగ్ సెంటర్స్‌లో గతం లో జరిగిన ఎన్నికల గురించి అడిగి తెలుసు కోవటం జరిగిందని, ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎలాంటి భయ భ్రాంతులకు, ప్రలోభాలకు గురికా కుండా వినియోగించుకోవాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం | నవంబర్ 12, 2023 | www.navatelangana.com

మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ వాహనం తనిఖీ

నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వెళ్లి వస్తున్న ఆమె వాహానాన్ని మండలంలోని కొయ్యూర్, మంథని మండలం ఎగ్లాస్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో పోలీసులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీసుల విధులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఆమె పోలీసులకు సహకరించడంతో పాటు పకడ్బందీగా తనిఖీలు చేస్తున్న పోలీసులు అమెను అభినందించారు.



విశ్వరూప మహాసభకు తరలిన ఉప కులాలు

నవతెలంగాణ-మల్హర్ రావు

హైదరాబాద్ లో జరిగే మాదిగల ఉపకులాల విశ్వబిరూప మహాసభకు శనివారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేశారపు నరేశ్,ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉప కులాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడారు మందకృష్ణ మాదిగ 2004లో ఏబిసిడి వర్గీకరణ సాధించిన తర్వాత 24 వేల ఉద్యోగాలు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగిందని, మాదిగలవిశ్వరూపం మహాసభకు మాదిగ కుల పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో తరలినట్లుగా తెలిపారు.

హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

నవతెలంగాణ-రేగొండ

హైదరాబాదులో శనివారం నిర్వహించే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మండల కేంద్రాన్ని చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులంతా ప్రత్యేక బస్సులో జెండా ఊపి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, నాయకులు మోరే బిక్షపతి, రాజు, రవి తది తరులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభ కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

మాదిగల విశ్వరూప మహాసభ కు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం చలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జిల్లెల్ల పోషకాలు కలిపేట రాజ పోచయ్య పి రవి సారయ్య కొమురయ్య జై ఓదెలు మధునయ్య లక్ష్మయ్య మొండయ్య రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్ లో దీపావళి సంబురాలు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లోని చేల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో శనివారం దీపావళి పండగ సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు నరక చతుర్దశిని విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాఠశాల ఆవరణలో లక్ష్మి పూజ నిర్వహించి దీపాలు వెలిగించి టపాసులు కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి , సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతునికి మున్సిపల్ చైర్‌పర్సన్ నివాళి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండల కేంద్రానికి చెందిన పురంశెట్టి సమ్మయ్య శనివారం విద్యుత్ షాక్ తో మరణించగా మహదేవ్ ప్రభుత్వ ఆస్పత్రిలో మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ వారి పార్థివ దేహన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శింశారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచి శ్రీపతి బాబు ఉపసర్పంచి సల్మాన్ ఖాన్, బీఆర్ఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అలిమ్ నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలం లోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోశనివారం స్టాఫ్ మీటింగ్ నిర్వహించి గర్భిణిల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రిలలో కాన్పులు చేపించడం, ఇమ్యూనైజేషన్ సక్రమంగా తగిన సమయములో టీకాలు వేయడం, టిబి, మలేరియా, డెంగ్యూ, హెచ్.ఐ.వి. లాంటి పరీక్షలు చేయాలి, వాటికి తగిన మందుల పంపిణీచేసి విధిగా వాడేలా చూడాలని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు.

ఈ ట్రైనింగ్ ప్రొగ్రామ్ భుపాల్ పల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూధన్ ఆదేశాల మేరకు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టరు కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు.. ఈకార్యక్రమంలో వైద్యులు శ్రీదేవి అన్వేషిణి, ప్రమోద్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనుల అభివృద్ధి బీఎస్పీ తోనే సాధ్యం: బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా



నవతెలంగాణ-మల్హర్ రావు

అణగారిన, బహుజనులు అబివృద్ధి చెందాలంటే బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తోనే సాధ్యమవుతుందని మంథని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రుద్రారం, చిన్నతూండ్ల గ్రామాలకు చెందిన యువకులు బీఎస్పీ పార్టీలో చేరారు. వారికి చల్లా కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా చల్లా మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో అక్రమాలు, అరాచకాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులను ప్రజలు నమ్మరని, బహుజనులంతా ఏకమై బిఎస్పీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు రాజు కుమార్, నాయకులు బొంతల రాజు యాదవ్, రాగం ఐలయ్య యాదవ్, రాజయ్య పాల్గొన్నారు

ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి కొత్తూరు రవీందర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-గణపురం

ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కొత్తూరు రవీందర్ ను గెలిపించాలని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తూరి రవీందర్ తో కలిసి గడప



గడపకి ధర్మ సమాజ్ పార్టీ-టార్చ్ లైట్ గుర్తును పరిచయం చేస్తూ ఓట్లు అడిగారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లకి రాజకీ యంగా, సామాజికంగా జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ మన పార్టీ అధికారం లో కి వస్తే పది వాగ్దానాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కండె రవి, కోగిల జితేందర్, కుర్రి స్వామి, మంగళపల్లి రాజకుమార్, పొనగంటి సతీష్, పొనగంటి రత్నాకర్ ఇంజపెల్లి విక్రమ్, గుండ్ల ఓంకార్, దశరథం, బొజ్జపల్లి హరీష్, పాల్గొన్నారు.

మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజుకు సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శని వారం మహాదేవపూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజును శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బుర్రి శివరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించిన ఏఐసీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు ,మంథని శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబులకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీపీ రాణిబాయి రామ



రావు, సహకార బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అడ్వాలపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా రాజునాయక్ నియామకం

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని అడ్వాలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా అజ్మీరా రాజునాయక్‌ను నియమించినట్లుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు.శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, జేడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ రాజునాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, బానోతు కిషన్ నాయక్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, పొలం సమ్మయ్యలకు రాజునాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ-మల్హర్ రావు

బిజెపి ప్రభుత్వం తోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే చంద్రపట్ల రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నాన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంథిని బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి సమక్షంలో బిజెపి పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాషాయం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథిని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి లావుడ్యా శ్రీనివాస్ నాయక్, కోశాధికారి చంద్ పాషా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పతి ఇంటికి కేసీఆర్ పథకాలు చేరాయి

నవతెలంగాణ-రేగొండ

ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరాయని వైస్ ఎంపీపీ కుందూరు ఉమా రాణి విద్యాసాగర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాగిర్తి పేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు రహీం, స్థానిక సర్పంచ్ బొక్క భాస్కర్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి దామోదర్ గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పెండ్యాల శంకర్, దాసరి లింగయ్య, బొడ్డు కోటి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తీశ్వర దేవస్థానానికి సమకూరిన ఆదాయం రూ.4లక్షల 19 వేల 390

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్ పూర్ మండలంలోని శ్రీకాలేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రకాల అభిషేకాల ద్వారా రూ.4 లక్షల 19 వేల 390 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో మహేష్, సూపరింటెండెడ్ శ్రీనివాస్‌లు తెలిపారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు.

లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ రైతు బంధు సమితి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న బండం లక్ష్మారెడ్డి అకాల మృతి పార్టీకి తీరని లోటని మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి పుట్ట శైలజ అన్నారు. గురువారం రాత్రి లక్ష్మారెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి స్వగ్రామం మహదేవ్ పూర్ మండలం బొమ్మపూర్‌లో ఆయన పార్థివ దేహన్ని శనివారం సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన నాయకుడు లక్ష్మారెడ్డి అని, అలాంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు అలీమ్, సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ, మహాదేపూర్ సర్పంరచ్, శ్రీపతిబాబు ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు శ్రీహర్ష పరామర్శ

నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పుట్ట శ్రీహర్ష అన్నారు. శనివారం మండలంలోని చిన్నతుండ్ల గ్రామానికి చెందిన నాంపల్లి రాజయ్య, కోట అర్చిత అనారోగ్యంతో బాధపడుతుండగా, దుబ్బపేట గ్రామానికి చెందిన అజ్మీరా సమ్మయ్య నాయక్, మల్లక్క ఇటీవల అనారోగ్యంతో చనిపోగా బాధిత కుటుంబాలను పుట్ట శ్రీహర్ష పరమార్షించి అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ చేప్యాల రామారావు, దుబ్బపేట సర్పంచ్ అజ్మీరా ప్రమిలా రాజు నాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, ఐలి సతీష్, ఐలి కిష్టయ్య కూర సత్తయ్య, మిరియాల దిలీప్ రావు, సత్యనారాయణ రావు, పులిగంటి రాములు, కోట సమ్మయ్య పాల్గొన్నారు.

ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి

నవతెలంగాణ-రేగొండ

మీ ఆడబిడ్డగా వచ్చిన ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి అని భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శనివారం గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట, సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లి, రామగుండాల పల్లి గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై గడపగడపకు తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెన్నంపల్లి పాపయ్య, ఏడునూతుల నిషేధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి,ముడుపు అశోక్ రెడ్డి, సుంకరి మనోహర్, దయ్యాల కిరణ్, సయ్యద్ గాలిఫ్, సర్వోత్తమ్ రెడ్డి, నారాయణరెడ్డి, పెండ్యాల రాజు, తూర్పాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్ముడుపోయే నాయకులను తరిమి కొట్టాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అమ్ముడుపోయే నాయకులను తరిమికొట్టాలని కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి కోరారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థి రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోరె సుధాకర్, ఊరటి మునిందర్, జోగుల కుమార్, బోరం రాజయ్య., సాయికుమార్ ,అల్లం కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త అయినటువంటి సత్యనారాయణ గౌడ్ సహచర ఉద్యోగి శనివారం శాశ్వత నిత్యాన్నదానానికి త్రివిష్ట స్కంద తియవరన్యాకవలలు వారి పేరున అన్నదానానికి రూ.20 వేల 232 చెల్లించారు.

ఇర్సులాపురం సర్పంచ్ బీఆర్‌ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని ఇర్సులాపురం గ్రామ సర్పంచ్ వేప రామకృష్ణ, యూత్ లీడర్ జారె బాలకృష్ణ, లకావత్ మహేష్ కాంగ్రెస్ పార్టీలో నుండి ఇల్లందు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారిని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగుల ఐలయ్య, యూత్ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్, కేస సందీప్, బండమీది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌లో టపాసుల దుకాణాలకు అనుమతులా..?

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా... టపాసుల దుకాణాలకు అనుమతులు ఏలా వచ్చాయి. అధికారులు మామూలు మత్తులో మునిగి పోవడంతోనే మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోని నాలుగు కూడలల్లో వ్యాపారులు బరితెగించి టపాసుల దుకాణాలు పెట్టిన సంబంధిత అధికారులకు కనిపించకపోవడం చర్చ నీయాంశమైంది. జనావాసాల మధ్య టపాసుల దుకాణాలు పెట్టొద్దని నిబంధన ఉన్న ఫైర్ శాఖ, పోలీస్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ వ్యాపారులు మాత్రం ఆ నిబంధనలను తుంగలో తొక్కి, టపాసుల దుకాణాలను ఏర్పాటు చేసి టపాసులను అధిక ధరలకు విక్రయాలు జరిపినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. సంబంధిత అధికారులు మామూలు మత్తులో మునిగిపోయారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జనావాసాల మధ్య ఉన్న టపాసులు దుకాణాలను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



కేసీఆర్‌ను చిత్తుగా ఓడించాలి

- ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేసీఆర్‌ను ఓటు ఆయుధంతో చిత్తుగా ఓడించాలని ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు కూరపాటి వెంకట నారాయణ అన్నారు. ప్రజాధనం దోచుకుని మరలా ప్రజల వద్దకు వస్తున్న దోపిడీ పాలకులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దోపిడీపాలన అంతం చేద్దాం.. తెలంగాణను రక్షించుకుందాం నినాదపు కరపత్రాలను ఆవిష్కరించారు. దుష్ట పాలన అంతం, ఉద్యమకారుల పంతం నినాదమే ధ్యేయమన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన నుంచి రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రజలే బీఆర్‌ఎస్ దుష్ట పాలనను ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. స్వరాష్ట్ర సాధనకై సబ్బండ వర్గాలు శ్రమించి తెచ్చుకున్న తెలంగాణ గద్దెనెక్కిన కేసీఆర్ ఉద్యమకారుల, ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పదేళ్లుగా అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పెత్తనం చెలాయిస్తూ రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నాడని, తిరిగి మరోమారు గెలిపించాలని ప్రజల వద్దకు వస్తున్నారని, మోసపూరిత మాటలు నమ్మొద్దని, సబ్బండ వర్గాలు ఏకమై కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో సోమ రామమ్మూర్తి, సీహెచ్ కుమారస్వామి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రిపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభయ్యార్థిత్వాన్ని విత్ డ్రా చేసుకున్నారని అని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని మండల యూత్, సోషల్ మీడియా నాయకులు శనివారం ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి దయాకర్ రావుపై బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని విత్ డ్రా చేసినట్లు కొందరు సోషల్ మీడియా సామాజిక మధ్యమాలలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు. ఇట్టి తప్పుడు ప్రచారం నమ్మవద్దని, ప్రచారం చేసిన వ్యక్తుల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు దాసగని భరత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, మండలయూత్ ప్రధాన కార్యదర్శి కాముని నరసింహస్వామి, మండల యూత్ ఉపాధ్యక్షులు జోగు సోమరాజు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షులు పందబోయిన మధు ముదిరాజ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



యశస్విని రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

- చిట్యాల గ్రామంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-పెద్దవంగర

త్వరలో జరుగబోయే ఎన్నికల్లో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు,కాంగ్రెస్ బీసీసెల్ మండలాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆమె పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలనకు స్వస్తి పలకాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఇరవై రోజులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని, ఆ తర్వాత భవిష్యత్ మనదేనని చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొగులగాని సోంమల్లు, ఆకుతోట వెంకన్న, నారబోయిన రమేష్, గజ్జి వెంకన్న, ఆవుల వెంకన్న, మొగులగాని రజినీకాంత్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

మురళి నాయక్ గెలుపుకు కృషి చేద్దాం

- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నలమాస శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఉండి గెలుపుకు కృషి చేద్దామని బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలమాస శ్రీనివాస్, ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస బిక్షపతి, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర బుచ్చి రెడ్డి అన్నారు. మండలంలోని వావిలాల గ్రామంలో ఆరు గ్యారెంటీలపై గడపగడపకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. టిఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు చిర్ర వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నలమాస అశోక్, ప్రచార కమిటీ చైర్మన్ బొల్లెపెల్లి సతీష్, యూత్ ప్రధాన కార్యదర్శి గుండెపాక యాకన్న, మొలంగూరి అంజయ్య, గోగుల మల్లయ్య, నర్సయ్య, తిరుపతయ్య, భోటిమిదా తండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ వీరన్న, మహేందర్, ప్రశాంత్, ప్రభాకర్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ తవిశెట్టి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పార్లమెంట్ 7 నియోజకవర్గాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకొని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గేకి గిఫ్ట్‌గా ఇస్తానని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోనే ఉంటానని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపి పోరిక బలరాం నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 2009లో ఎంపీ టికెట్ ఇచ్చి కేంద్రమంత్రిని చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, మహబూబాబాద్ పార్లమెంట్ 7 నియోజకవర్గాల్లో తిరిగి ప్రచారం చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలిసి కట్టుగా కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకోస్తామని, తాను పార్టీ మారుతున్నాని వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని మన లక్ష్యం బిఆర్‌ఎస్ పార్టీని గద్దె దించడమే అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ అశోక్, నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రామ్‌శెట్టి వీరేందర్, సీనియర్ నాయకులు బాబురావు,ఎండి హారున్,వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ నాయక్,గువర్ధన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయక్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారీ, యువజన నాయకులు సిద్దునాయక్, తుళ్ళ ప్రణయ్, పూర్ణ చందర్, రాందాస్,షేక్‌రిజ్వన్, ఇంతియాజ్, భాను, సాగర్, సయ్యద్, అరుణ్ పాల్గొన్నారు.

జనగామలో 7,16,320 మంది ఓటర్లు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 7, 16,320 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 3,57,514 మంది పురుష ఓటర్లు కాగా 3,58,787 మంది మహిళా ఓటర్లని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య చెప్పారు. శనివారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో డిసిపి సీతారంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 నిర్వహణ, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటినీ తదితర అంశాలపై వివరించారు. థర్డ్ జెండర్ ఓటర్లు 19 మంది నమోదు అయినట్లు తెలిపారు. అక్టోబర్ 5 నుండి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా 9,629 మంది పు రుష ఓటర్లు, 11,803 మంది మహిళా ఓటర్లు, 1థర్డ్ జెండర్ మొత్తం 21, 433 మంది నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. నవంబర్ 10న ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం 3,67,143 మంది పురుష ఓటర్లు, 3,70,590 మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ 20 మంది, మొత్తం 7,37, 753 మంది ఓటర్లున్నారన్నారు. ఇందులో జనగామ నియోజకవర్గంలో 1,14, 626 మంది పురుష ఓటర్లు, 1,14,973 మంది మహిళా ఓటర్లు, 10 మంది థర్డ్ జెండర్ ఓటర్లు మొత్తం 2,29,609 మంది ఓటర్లున్నారన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1,20,848 మంది పురుషులు, 1,22,132 మంది మహిళలు, 1 థర్డ్ జెండర్, మొత్తం 2,42,981 మంది ఓటర్లున్నారనిచెప్పారు. పాలకుర్తి నియోజకవర్గంలో 1,22,040 మంది పురుష ఓటర్లు, 1,21,682 మంది మహిళా ఓటర్లు, 18 మంది థర్డ్ జెండర్ ఓటర్లుగా నమోదైనట్లు వివరించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

జనగామ : 2023 అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య అన్నారు.నవంబర్ 10వ తేదీన నామినేషన్ల గడువు ముగిసిందన్నారు. జనగామ నియోజకవర్గంలో 32 మంది, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో 28 పాలకుర్తి నియోజకవర్గంలో 39 మంది నామినేషన్లు వేశారన్నారు. నామినేషన్ వేసిన వారిలో 13వ తేదీన స్క్రూటినీ జరుగుతుందన్నారు. ఈనెల 14, 15వ తేదీలలో విత్‌డ్రాలు ఉంటాయన్నారు. అనంతరం అదేరోజు సాయంత్రం ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్డర్ ప్రకారం గుర్తులు అమర్చబడతాయన్నారు. వీటిలో నేషనల్ పార్టీకి చెందిన వారు ముందు వరుసలో అనంతరం స్టేట్ రికగ్నైజ్‌డ్ పార్టీలు, స్వతంత్రులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిసిపి సీతారాం మాట్లాడుతూ జిల్లాలో 436 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లుగా గుర్తించామన్నారు. అందులో జనగామలో 64,స్టేషన్‌ఘనపూర్‌లో 92, పాలకుర్తిలో 152 ఉన్నాయన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గాను జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు వచ్చాయన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఓటరు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్



దళితుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 4న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి డి.రామ్మూర్తి పిలుపు నిచ్చారు. మహబూబాబాద్ టౌన్ పత్తిపాక కేవీపీఎస్ జనరల్ బాడీ సమావేశం అల్వాల ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 4నచలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దళితులకు పిలుపు నిచ్చారు. దేశవ్యాప్తంగా 2014 నుంచి కేంద్రంలో బిజెపి దళితులు, గిరిజనుల మీద దాడులు, దౌర్జన్యాలు పెరిగి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని రామ్మూర్తి అన్నారు. దళిత జాతుల అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్ కల్పించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనుల ద్వారా సంవత్సరానికి 200 రోజులు పొందిన కల్పించి రోజుకు 600 రూపాయలు కూలీ ఇవ్వాలని, ఎస్సీలకు 125 గజాల ఇల్లు స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, చేపూరి గణేష్, తూల బాబురావు, వెంకన్న, శ్రీను, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిన ఏంఆర్‌పిఎస్ శ్రేణులు

నవతెలంగాణ-గార్ల

మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేపట్టే వరకు మాదిగలు అందరం కలిసి అవిశ్రాంతంగా పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి వెంకన్న అన్నారు. ఎస్సీవర్గీకరణ లక్ష్యంగా హైదరాబాదులో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభకు మండలం నుండి అనేక మంది మాదిగలు తరలి వెళ్లారు. మహాసభకు వెళ్లిన వారిలో సీనియర్ నాయకులు గిన్నారపు మురళీ, తారకరామారావు, కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.

లింగాలఘనపురం : విశ్వరూప మహాసభకు విచ్చేస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాదిగల ఐక్యతను చాటేందుకు శనివారం ఎంపీటీసీ, మాదిగ కులసంఘం పెద్దలు,అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తరలి వెళ్లారు.

దేవరుప్పుల : మండలంలోని వివిధ గ్రామాల నుండి శనివారం అ పార్టీ మండలాధ్యక్షుడు పడమటింటి నరసింహ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూపం మహాసభకు దళిత నాయకులు భారీ సంఖ్యలో అన్ని గ్రామాల నుంచి వెళ్లారు.

బచ్చన్నపేట : మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు జనగాం జిల్లా అధ్యక్షుడు పైసరాజశేఖర్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఆల్వాల రాజు మాదిగ, సీనియర్ నాయకుడు అలవాల నర్సింగరావు మాదిగ, పడమటి కేశవపూర్ సర్పంచ్ గిద్దల రమేష్ మాదిగ, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారు మాదిగ, మాజీ మండలాధ్యక్షుడు అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు పైసా ప్రసాద్ మాదిగ, కర్రె నరేష్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, వేచర్ని వెంకటేష్ మాదిగ, గోపాల్ మాదిగ, కర్రే భాస్కర్ మాదిగ విశ్వరూప మహాసభకు తరలివెళ్లారు.

నర్మెట్ట : తరిగొప్పుల నర్మెట్ట మండలాల నుండి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చుంచు రాజు మాదిగ, జిల్లా నాయకులు గద్దెల కిషోర్ మాదిగ, కంతి చరణ్ మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ, బిచ్చల వంశీ, గద్దల బాబురావు, కొంపెల్లి రాజేష్ తరలి వెళ్లారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన 30 మంది వృద్ధులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్లో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనను తరిమికొట్టాలి

- బీజేపీ మహబూబాబాద్ జిల్లా అభ్యర్థి హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రజలను మోసం చేసిన కేసీఆర్ పాలన తరిమికొట్టాలని బిజెపి పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని రాత్రి తండా గ్రామంలో శనివారం ఆయన మాట్లాడారు. యువతను మోసం చేశారని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులకు ఉద్యోగాల పేరిట మాయమాటలు చెప్పి కాలయాపన చేశారు తప్ప ఏ ఒక్కరి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీసాడే తప్ప రాష్ట్ర అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు రావడంతో ఈ మాత్రం రాష్ట్ర అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు రాజ్, కుమార్ యాదవ్, ఎంపీటీసీ మదన్ లాల్, బిజెపి జిల్లా నాయకులు పాపారావు, ప్రభాకర్ రెడ్డి, పాపారావు, శివ సాయి గౌడ్, సందీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మార్పుకోసం మోడీ ప్రభుత్వం : విజయరామారావు

నవతెలంగాణ-లింగాలగణపురం

సామాజిక మార్పుకోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి విజయరామరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గుండె విజయ రామారావు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొరిగే సంపత్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేమిడి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు కె.నాగరాజు, బీజేవైఎం జుట్టు యాకేష్, బూత్ అధ్యక్షులు పరుశరాములు, నాగరాజు, కార్తిక్, మల్లేశం, వినోద్, ఉపేందర్, కరుణాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ కార్యక్రమాల ప్రచారాన్ని...

ఆకర్షణీయంగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటరు చైతన్యం, అవగాహన కొరకు చేపడుతున్న స్వీప్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు విభిన్న రీతులలో చేపడుతూ, ఓటర్లను ఆకర్షితులను చేయడమే గాక ప్రభావితులను చేసేవిధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమాలని విభిన్న తరహాలో ప్రజలకు అర్థమయ్యేరీతిలో చేపట్టేందుకు స్వీప్ నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల స్వీప్ ప్రచార కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా రూపొందించాలన్నారు.ఓటర్ నమోదు ఎక్కడైతే తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో తప్పనిసరిగా స్వీప్ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పట్టణంలోని ప్రధాన జనసమూహం ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టాలని, అంబెద్కర్ విగ్రహం వద్ద, ఫ్లెక్సీలతో, కటౌట్‌లతో తెలంగాణ సాంస్కృతిక సారధులతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కొవ్వొత్తులతో దీపాలు వెలిగించి సాయంత్రం వేళల్లో పట్టణంలో భారీగా ప్రదర్శన చేపట్టాలన్నారు. అలాగే రంగోలి కార్యక్రమం నిర్వహించాలన్నారు. బైక్, సైకిల్ ర్యాలీలు, కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం ఆట, పాటల పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ తెలిసిన ప్రముఖులతో ఓటు హక్కు వినియోగించుకోవడంపై ఆవశ్యకతను తెలిపేలా వీడియో క్లిప్ తీపించి యాడ్‌గా రూపొందించి ప్రచారానికి వినియోగించుకోవాలన్నారు. అలాగే వివిధ పనులు నిర్వహించే కూరగాయల విక్రయదారులతో, రైల్వే కూలీలతో, ఆటో, ఆర్టీసీ, ప్రయివేటు వాహనాల డ్రైవర్లతో రైల్వే కూలీలతో యాడ్ రూపొందించి వారితో ఓటుహక్కు వినియోగించుకోవాలని చెప్పించాలన్నారు. వాకర్స్, క్రీడాకారులు, పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులతో ర్యాలీలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా కార్యకర్తలు, యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్‌లు నరేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ బీఆర్‌ఎస్ కమిటీ నియామకం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గెలుపు కోసం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ కమిటీని నియమించారు. ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ బైరుభద్రయ్య, వైస్ చైర్మన్ బొబ్బల ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి వడపల్లి కొండయ్య, కోశాధికారి పింగిలి రాజిరెడ్డి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బత్తిని మురళి, ప్రచార కమిటీ సభ్యులుగా మద్దెల కరుణాకర్, శీలం శ్రీను, కౌటం నాగేందర్, చెడుపాక చిన్నయాకుబ్, చిర్ర బోయిన దేవరాజు, చిర్రబోయిన సతీష్, కొట్టం రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ యాదవ్, మండల యూత్ సమన్వయకర్త వడపల్లి సందీప్ బైరు వినయ్, దాసరి అశోక్ పాల్గొన్నారు.

పాలక పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

నవతెలంగాణ-గార్ల

విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరలా ఎన్నికలలో ఓట్లు పొందడానికి వస్తున్న పాలక ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయాలని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని, పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్య సమానంగా అందే పరిస్థితి లేదని, అందరికీ సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను, యువతను మోసం చేసి మోసపూరిత హామీలతో ఎన్నికలకు వస్తున్న బీఆర్‌ఎస్‌ను ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో అనిల్, బావు సింగ్, అశోక్, సతీష్, సాయికిరణ్, రాజ్ కుమార్, శ్రీరామ్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో రంగు సారయ్య, బుర్ర శంకరయ్య, చింతనూరి భాస్కర్, చిర్రా చంద్రయ్య, బుర్ర ఉపేందర్, రంగు నాగేశ్వరరావు, గట్టు రఘుపతి, రాజయ్య, గట్టు శ్రీను, దేశినేని శీను, తాళ్లపల్లి శ్రీను, దేశినేని రాంబాబు తదితరులు చేరారు.

కస్తూరినగర్ గ్రామపంచాయతీలో చేరికలు...

మండలంలోని కస్తూరినగర్ గ్రామపంచాయతీ నుండి ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో బానోత్ మహేందర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 150 కుటుంబాలు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో వార్డు సభ్యులు దారావత్ చోలే, మూడో వార్డు లునావత్ కాంతి, వీరితో పాటు భూక్య రవి, భానోత్ సైని, లునావత్ రాజా, మాలోత్ సురేష్, బానోత్ సురేష్, లూనావత్ అనిల్, బానోత్ నాని, కేలోత్ మంగయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు. పార్టీలో చేరిన వారికి కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారామచంద్ర స్వామి ఆలయ భూమి పూజ

నవతెలంగాణ-గంగారం

గంగారం మండల దుబ్బగూడెం గ్రామపంచాయతీ మామిడిగూడెం గ్రామంలో నిర్మించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేశారు. గణపతి పూజ, పుణ్యావచనము, పంచ గవ్య మేళ, కలశ స్థాపన, బ్రహ్మ యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో రామాలయం నిర్మించడానికి ముందుకు వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయాని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రాజకీయ పార్టీలకతీతంగా ఆలయ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఓడిసిఎం వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కుమ్మట్లగూడెం కోదండ రామాలయం చైర్మన్ సురేష్, నర్సంపేట రోటరీ క్లబ్ బాదం రంజిత్, స్థానిక సర్పంచ్ ఈసం కాంతారావు, గ్రామ పెద్దలు ఈసం సమ్మయ్య, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ జనగం రామారావు, గ్రామ అధ్యక్షులు ఈసం పాపారావు, ఉపాధ్యక్షులు గోగు ముత్తయ్య కోశాధికారి జనగం సురేష్, గుడి పూజారి చెన్నూరి రవికుమార్, గాంధార్ల సాంబయ్య, జనగం రవి, బండి వీరస్వామి, బండి సుధాకర్, జనగం పాపారావు గ్రామస్తులు పాల్గొన్నారు.



బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సమానంగా సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఎస్పీ

నవతెలంగాణ-ములుగు



జనాభా నిష్పత్తి ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అందరికీ సమానంగా సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఎస్పీ అని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్ల పాలనలో మాకు ఏ పార్టీ కూడా టికెట్లు ఇవ్వలేదనీ, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ లలో మాకు ఆత్మగౌరవం లేదు మా ఆత్మగౌరవాన్ని గౌరవించి మా నాయి బ్రాహ్మణ సంఘం ను గుర్తించి అసెంబ్లీకి పంపే విధంగా మాకు కూడా టికెట్లు ఇచ్చిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ములుగు జిల్లాలో భూక్య జంపన్న ను నియమించినందుకు మా నాయి బ్రాహ్మణ సంఘంలో ఉన్న అందరి మద్దతు ఇస్తూ గెలిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి భూక్య జంపన్న, జిల్లా ఇన్చార్జి రాజేందర్, జిల్లా అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అబ్దుల్‌కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎజాస్ అహ్మద్ గారి ఆధ్వర్యంలోశనివారంమండల కేంద్రంలో స్వాతంత్రోద్యమ నాయకులు భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రివర్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం .అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ ,మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్,ప్రధాన కార్యదర్శి సలాఒద్దిన్, కార్యదర్శి గాయజ్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి రాగవేంద్ర, మండల అధికార ప్రతినిధి శివరాజు,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ముక్తేష్,ఎంపీటీసీ సుధాకర్,వార్డ్ మెంబర్ ఉస్మాన్,మాజీ ఉప సర్పంచ్ షాహిన్ ఉల్లా ఖాన్, సీనియర్ నాయకులు నాగరాజు,చల్లా సమ్మిరెడ్డి ,కష్ణమూర్తి,అశోక్, సది,ఇంతియాజ్ భేగ్,శాఖీర్ ఖాన్, నీయాజ్ అహ్మద్,యువజన నాయకులు సోహైల్,హరీష్, నదీమ్, అజ్జు మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హై స్కూల్‌లో..

గణపురం:

మండల కేంద్రంలోని శ్రీనారాయణ హైస్కూల్‌లో శనివారం స్వతంత్ర భారత మొదటి విద్యా మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ స్రవంతి, డైరెక్టర్ ఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ హామీలు హాస్యాస్పదం

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి నియామకంలో బిసి రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీల హామీలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కృష్ణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరవై శాతం ఉన్న బీసీలకు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చి బిసి ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారు. అందుకు భిన్నంగా బీసీలను బిక్షగాళ్ల ను చేస్తూ కాంగ్రెస్ పార్టీ వాళ్లు 42 శాతం రిజర్వేషన్లు అనడం ఆస్యస్పదంగా ఉంది అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం బిఆర్ఎస్ గా పేరు మార్చి తెలంగాణ అమరవీరులకు అన్యాయం చేసిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు పెట్టుకుని దళితులను ముఖ్యమంత్రిని చేస్తాననే హామీలను పక్కనపెట్టి ఈరోజు కెసిఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతూ ఇప్పుడు బీసీలను కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో భారత భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే బిసిని ముఖ్యమంత్రి పదవి వరించడం, బీసీలకు న్యాయం జరగడంతో పాటు ఎస్సీ ఎస్టీలకు కూడా అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ ను ములుగు నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని గాజుల కష్ణ గారు ధీమా వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, జిల్లా నాయకులు సామా మోహన్ రెడ్డి, పాకనాటి వెంకటరెడ్డి, రామిడి సురేష్ బోనగిరి యాదగిరి మండల నాయకులు బట్ట చంద్ర రావు, వీరన్ కుమార్, రావుల జానకిరావు, గాజ నర్సింహ రావు, పగిడిపెల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేస్తే..ప్రత్యేక చట్టాలతో కఠిన శిక్షలు అమలు..



నవతెలంగాణ-మల్హర్ రావు

అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తుంది. ఎన్నికల్లో ఎలాగైన గెలవడానికి అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అనేక రకాల తాయిలాలు కానుకలు అందిస్తుంటారు.అయితే ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన ఎన్నికల చట్టం ప్రకారం నేరమే.ప్రభావితం చేసిన వారిపై భారతీయ శిక్షాస్మృతి, ప్రాతినిధ్య చట్టం (రిప్రజెంటేషన్ అప్ పీపుల్ యాక్ట్)-1951, ఎక్సైజ్ చట్టం -1968 ప్రకారం పలు రకాల విధుల్లో ఉన్న అధికారులు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు.జరిమానాలతోపాటు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.

అబద్ధాలతో ప్రచారం..

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు అబద్దాలు చెపుతూ ప్రచారం చేస్తే నేరమే అవుతుంది. లేని వాటిని ఉన్నట్టుగా చెప్పడం, పోటీచేసే రాజకీయ ప్రత్యర్థిపై తీవ్రమైన నింధలు వేస్తూ అబద్దాలు చెప్పడం నేరంగా పరిగణిస్తారు. అందుకు ఐపిసి 171 (జి) ప్రకారం జరిమానా విధిస్తారు.

బెదిరింపులకు పాల్పడితే...

ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని అభ్యర్థులు, పార్టీల నాయకులు ఓటర్లను బెదిరించ కూడదు.అలా చేస్తే ఐపిసి 171 (సి) ప్రకారం కేసు నమోదు చేస్తారు. ఏడాది జైలు శిక్షతోపాటు జరిమానాలు విధించవచ్చు.రెండు కూడా విధించవచ్చు.

దొంగ ఓట్లు వేస్తే..

ఎన్నికల్లో ఒక్కరి ఓటు మరొక్కరు వేస్తుంటారు. ఇలాంటి వాటినే దొంగ ఓట్లు అంటారు.తరువాత వచ్చిన అసలు ఓటరు తన ఓటు ఎవరో వేశారని తెలిసి అవాక్కు అవుతారు ఇలా దొంగ ఓట్లు వేయించిన, వేసిన చట్ట ప్రకారం నేరమే.ఐపిసి 171 (ఏఫ్) ప్రకారం ఏడాది జైలు తోపాటు జరిమానా విధిస్తారు.

కానుకలు ఇవ్వడం..

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఆకర్షించడానికి కానుకలు అందించిన నేరమే.మహిళలకు చీరలు,ఇంటి పరికరాలు, యువతకు క్రిడా సామగ్రి, సెల్ ఫోన్లు ఇలా ఏవి ఇచ్చినా ఐపిసి 171 (ఈ)ప్రకారం ఏడాది జైలు శిక్షతోపాటు జరిమానా ఉంటుంది.

మద్యం పంపిణీ చేస్తే ..

ఎన్నికల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి నాయకులు మద్యం పంపిణీ చేస్తుంటారు. పోలీసులు అధికారుల తనిఖీల్లో అనుమతి లేకుండా పరిమితిని మించి మద్యం నిలువ ఉంచుకున్న, విక్రయించిన, ఓటర్లకు పంపిణీ చేసిన కేసులు నమోదు చేస్తారు.ఓటర్లకు సారా, కల్లు, మద్యం ఇతర మత్తు పదార్థాలు ఏమి ఇచ్చిన నేరమే.1968 సెక్షన్ 34 (ఏ) ప్రకారం 6 నెలల నుంచి ఏడాది వరకు జైలు శిక్ష పడుతుంది. రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు జరిమానా విధిస్తారు.

డబ్బులు పంపిణీ చేస్తే..

ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులు ఓట్లను నోట్లతో కొనే ప్రయత్నం చేస్తారు. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేటప్పుడు పట్టుబడితే ఐపిసి 171 (ఇ)ప్రకారం ఏడాది జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. ప్రజా పాతినిధ్య చట్టం ప్రకారం కూడా శిక్షలు అమలు చేస్తారు.

విద్వేషిత పూరిత ప్రసంగాలు..

ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచేలా విద్వేషిత పూరిత ప్రసంగాలు,వ్యాఖ్యలు చేసేవారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం (ఆర్ పి యాక్ట్)-125 నిబంధనలు ప్రకారం మూడేళ్ళ జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుంది. రెండు కూడా విధించవచ్చు.ఎవరు మతాలు,వర్గాలను కించ పరిచేలా, మనోభావాలను దెబ్బతోసేలా మాట్లాడవద్దు.

మట్టి ప్రమిదలతో దీపావళి పండుగ పవిత్రమైనది

నవతెలంగాణ-గోవిందరావుపేట



మట్టి ప్రమిదలతో దీపావళి అత్యంత పవిత్రమైనదని పూర్వీకులు చెబుతారు. ఆధునిక సమాజంలో ఇప్పుడున్న దీపావళి కొత్త పుంతలు తొక్కుతోంది. మట్టి ప్రమిదలకన్న అధిక సంఖ్యలో రెడీమేడ్ ప్రమిదలను వినియోగిస్తున్నారు. అనేక టపాసుల తయారీ కంపెనీలు వీటిని తయారు చేసి ప్యాక్ చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. అయినా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొంతమంది మట్టి ప్రమిదలని వాడుతూ ఆధునిక తరాలవారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మట్టి దీపంత లో నూనె పోసి వత్తి వేసి వెలిగిస్తే ఆ వెలుగుకు ఆ ప్రాంతానికి ఒక ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నది వాస్తవం. ఖర్చు కూడా చాలా తక్కువ ప్యాకెట్లలో వచ్చే ప్రమిదలను అంటించడం వల్ల వాతావరణ కాలుష్యం తప్ప పెద్దగా పండగ పవిత్రత చేకూరదు అంటున్నారు కొందరు బామ్మలు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తులను కూడా రెడీమేడ్ గానే కొంటున్నారని అంటున్నారు పండగ వారం ముందుగానే గతంలో ఇంట్లోనే దూదితో ఒత్తులను తయారు చేసుకునే వారమని కుమ్మరి ఇండ్ల వద్దకు వెళ్లి మట్టి ప్రమిదలను తెచ్చుకొని అత్యంత పవిత్రంగా పండగను జరుపుకునే వారమని తెలుపు తున్నారు. గతంలో పండుగకు నెల రోజుల ముందు నుండి ప్రమిదలను తయారు చేసే వాళ్ళం అని ప్రస్తుత పరిస్థితుల్లో అంతగా గిరాకీలు లేకపోవడం వల్ల ఒకసారి బట్టీ పెడితే పండగకు సరిపడా ప్రమిదలు తయారవుతాయని అంటున్నారు కుమ్మరులు. ఒకపక్క కోర్టులు పర్యావరణ వేత్తలు కలుషితం చేయవద్దని దీపావళిని దీపాల తోనే జరుపుకోవాలని కెమికల్ యాక్షన్ చూపించే బానసంచాను కాల్చి పొల్యూట్ చేయవద్దని అంటున్న వినకుండా విచ్చలవిడిగా బాలసంచాను టపాసులను కాలుస్తూ వాతావరణ కాలుష్యం చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముందు ముందు దీపావళికి ఇంకా ఎలాంటి ఆధునికతను చూడవలసి వస్తుందోనని పెద్దలు ఒకంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్పు మంచిదైతే పరవాలేదు కానీ కాలుష్యానికి కారణమైతే భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అని అంటున్నారు. ఇప్పటికైనా అందరము కాలుష్యరైత దీపావళిని జరుపుకుందాం అని పలువురు ఇస్తున్న పిలుపును ఆచరిద్దామని అంటున్నారు.

మాదిగల విశ్వరూప సభకు తరలిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

నవతెలంగాణ- ములుగు



హైదరాబాదులో నిర్వహించే మాదిగల విశ్వరూప సభకు ములుగు జిల్లా నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గుగ్గిల పీరయ్య మాదిగ ఆధ్వర్యంలో శనివారం 30 బస్సుల్లో మాదిగలు తరలి వెళ్లారు. జిల్లా కేంద్రం నుండి దాదాపు ప్రతి ఇంటి నుండి ఒకరు ఇద్దరు చొప్పున గ్రామ గ్రామాన ఇండ్లకు తాళాలు వేసి బయలుదేరి మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయడానికి మందకష్ణ మాదిగా పిలుపుమేరకు బయలుదేరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా కో ఇన్చార్జ్ ఏకు శంకర్ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు జన్ను రవి మాదిగ, నదునూరు రమేష్ మాదిగ, ఏం పెళ్లి ముతేష్ మాదిగ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం సమన్వయకర్త నెమలి నరసయ్య మాదిగ,ఎమ్మెస్పి నాయకులు ఎమ్మెస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పేరాల బలరాం మాదిగ, వివిధ మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్,ఎంఎస్ఎఫ్ మండలాల ఇన్చార్జిలు నాయకులు, మాదిగలు, రక్త బంధువులు బయలుదేరినారు.



బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ లకు ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలి

నవతెలంగాణ- ములుగు

బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ లకు ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలనీ, ఏ గ్రామంలో చూసినా ప్రజలు సమస్యలతో బాధపడుతున్నారని బీఎస్పీ అభ్యర్థి భూక్య జంపన్న అన్నారు. శనివారం పత్తిపల్లి గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం చేసి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏం సాధించారని ఓట్లు అడగడానికి వస్తున్నారనీ,ఏ అవ్వని కదిలించిన, ఏ తండ్రిని కదిలించిన, ఇన్ని సంవత్సరాలు పరిపాలించిన ఈ పాలకులు మా పిల్లల భవిష్యత్తు నాశనం చేశారు తప్పు చేసింది ఏమీ లేదు అనే వాదనలు ఎక్కువగా వినిపిస్తున్నాయన్నారు.రాబోయే ఎన్నికల్లో ఏనుగుతో తగిన బుద్ధి చెబుతామని హామీ ఇస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి నేతలు పాల్గొన్నారు. అనంతరం దేవగిరి పట్నంలో మతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని బీఎస్పీ నేతలు పరామర్శించారు.

బిజెపికి తాటి కృష్ణ రాజీనామా

నవతెలంగాణ-మంగపేట

బిజెపి సీనియర్ నాయకుడు గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ శనివారం ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాటి కృష్ణ శనివారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థిగా ప్రకటించకపోవడమే గాక ఇతరులకు కేటాయించే సమయంలో కనీసం తమ అభిప్రాయాలను కూడా తీసుకోలేదని వాపోయారు. పార్టీ కోసం పని చేసిన వాళ్లకు గుర్తింపు ఇవ్వని బీజేపీలో ఉండడం తగదని అందుకే తన అనుచరులతో కలిసి రాజీనామా చెసినట్లు వెల్లడించారు.

నవతెలంగాణ
హనుమకొండ
ఆదివారం నవంబర్ 12, 2023 www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఉపసర్పంచ్ చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు మాచర్ల సాంబయ్య పెద్ద కుమారుడు శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శనివారం ఎంపిటిసి దైనంపల్లి జమున, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ సందర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి క్వింటాల్ బియ్యం అందించారు. ఈ పరామర్శలో గాజె రాజేందర్, కోల కిషన్, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, ఎండి.రాజమహమ్మద్, శ్రీరామోజు ప్రదీప్ కుమార్, తట్ల సాయి తదితరులు ఉన్నారు.

మైనారిటీలను మోసం చేసిన బీఆర్ఎస్, బిజెపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో ప్రచారం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి ఆఫీసులో జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ముస్లిం, క్రిస్టియన్, సిక్, మిగత మైనారిటీలకు ఈరాష్ట్రంలో, కేంద్రంలో అన్యాయం జరిగిందన్నారు. కేసీఆర్ అబద్ధపు హామీ 12 శాతం రిజర్వేషన్ ఓట్ల కోసమేనాని ప్రజలకు అర్థం అయ్యింది. మైనారిటీ లకు ఇప్పటి వరకు చదువు ఆరోగ్యం అభివద్ధి కాంగ్రెస్ చేసింది మళ్ళీ మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకోటానికి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించండి అని డాక్టర్ రామకష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో తోఫిక్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురిపై టౌన్ న్యూసెన్స్ కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

రోడ్లపై జులాయిగా తిరుగుతున్న ఆరుగురుపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన శివరాత్రి శివరాం, గోవింద సజన్, భోగి అవినాష్, మాస్కుల రాజకుమార్, మారపల్లి కార్తీక్, ఉప్పు, విష్ణు లు శాయంపేట గ్రామంలోని జీవన్ నగర్ కూడలి వద్ద శుక్రవారం రాత్రి మద్యం సేవించి వారి యొక్క ద్విచక్ర వాహనాలను హారన్లు మోగిస్తూ శబ్ద కాలుష్యం చేస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు వీరిని గుర్తించారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తుగా ఆరుగురు వ్యక్తులను, రెండు ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ఇచ్చారు. వీరిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామ కూడలిలో యువకుల గుంపులుగా చేరి రోడ్డుపై వెళ్లే వారికి ఆటంకం కలిగించిన, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

బీఆర్ఎస్‌కు గృహ నిర్మాణరంగ కార్మికుల మద్దతు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ నగరంలోని పిఓపి, ఫాల్స్ సీలింగ్ అసోసియేషన్ మన పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా 49వ డివిజన్లలోని కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ తమకు అండగా నిలిచి కేసీఆర్ సర్కారుకు మద్దతు ప్రకటించినందుకు వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు హెంరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బీఎస్ఆర్‌కెఎస్ గౌరవ అధ్యక్షులు ఎంజాలా మల్లేశం, బీఆర్‌టీయూ నాయకులు నాయిని రవి, కేశోజు ప్రణయ్, నియోజకవర్గ యూత్ నాయకులు దయప్రసాద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-ఐనవోలు

గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని ఉడుతగుడెంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్, గ్రామ అధ్యక్షులు బీంరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కే ఆర్ నాగరాజు, సిరిసిల్ల రాజయ్య లకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ సర్పంచ్, దేవస్థానం చైర్మన్ జనపురెడ్డి చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కే.అర్ నాగరాజు మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు నుండి ఎమ్మెల్యే అరూరి రమేష్ ఎలాంటి పనులు చేయక పోవడంతో అభివద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 100 రోజులలో హామీ ఇచ్చి పనులను పూర్తి చేశాడో అదే మాదిరిగా ఇప్పుడు సోనియమ్మ రాజ్యంలో అదే మాదిరిగా విజయవంతంగా అన్నిహామీలను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగా సుబేదారి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఒకటి నుండి మూడవ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్, పదవినోదం, పై తరగతి విద్యార్థులకు ఉపన్యాస, వ్యాచారచన పోటీలను నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీన్ శ్రీనివాసచార్య హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిట్ వరంగల్ ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు పాఠశాల విద్యార్థులు అభివద్ధి కొరకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు అజీమ్, ప్రకాష్ కొడాలి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఆర్‌కు గౌడ సంఘం మద్దతు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు పెద్దకోడపాక గౌడ సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో గౌడ సంఘం పాలకవర్గ అధ్యక్షులు తడక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జితేందర్, గ్రామ ఉపసర్పంచ్ గట్టు సుజాత రవి, పాలకవర్గ సభ్యులు తడుక తిరుపతి, శ్రీనివాస్, రవి, గట్టు అశోక్, అయిలి నరేందర్, రావర్తి సమ్మయ్యతో పాటు రెండు వందల మంది గౌడ కులస్తులు, శాయంపేట వార్డు సభ్యురాలు వల్పదాసు శ్వేతా వెంకటరమణ, పెద్దకొడపాక కు చెందిన ఒంటేరు సునీత కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను కార్యకర్తలు ఇంటింటి కార్యక్రమంలో ప్రజల వద్దకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పిటిసి చల్ల చక్రపాణి, నాయకులు చిందం రవి, మారపల్లి బుజ్జన్న, కుమారస్వా మి, తడక ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలిచిన దాస్యం

నవతెలంగాణ-కాజీపేట

కరోనా కష్టకాలంలో పేదలకు అండగా నిలిచిన నాయకులు దాస్యం వినయ్ భాస్కర్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ అన్నారు. 61వ డివిజన్ బిఆర్ఎస్వి నూతన కమిటీ నియామకం శనివారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైరిపాక ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్, దాస్యం వినయ భాస్కర్ ఆదేశాల మేరకు 61వ డివిజన్ బిఆర్ఎస్వి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర పద్మ, కళ్యాణ్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాల కుమ్మరి పరుశరాములు, పస్తంఅనిల్, పిట్టల కళ్యాణ్ పాల్గొన్నారు.

పశ్చిమలో భారీ మెజార్టీతో గెలుస్తా : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో తిరిగి నేనే అత్యధిక మెజారిటీతో గెలుస్తానని ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు.శనివారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ మర్రి యాదవ రెడ్డి సభాధ్యక్షతన బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి అనుచరులు సుమారు 600 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ఆనాడు 2001లో తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ప్రారంభించినటువంటి పార్టీ, రాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణ ధ్యేయంగా మునుముందుకు సాగుతుందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక అయిన రాకేష్ రెడ్డి తన అనుచరులు సుమారు 600 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్‌విప్ మాట్లాడుతూ అందరినీ సమన్వయం చేసి,అన్ని డివిజన్లలో బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇప్పుడు చేరినటువంటి నాయకులకు సైతం సామాన్యాయం చేయాలని వారం దరినీ కలుపుకుపోవాలని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లోని కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల్లాగా అందరూ కలిసిమెలిసి ఉండి,ఐక్యతతో పనిచేసి భారీ మెజారిటీ సాధించే దిశగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.

బీఆర్ఎస్ లో ఇటీవల చేరిన రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్ అని,భవిష్యత్తు తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని, వారి సారథ్యంలో భారత రాష్ట్ర సమితిలో ఎంతోమందిని యువ ప్రజాప్రతినిధులు తయారు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ తూర్పు పశ్చిమ ఎన్నికల సమన్వయకర్త ఈగ మల్లేశం, ఎన్నికల కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, సోదా కిరణ్, గుంటి రజిత శ్రీనివాస్, ఇమ్మడి లోహిత రాజు, అభినవ్ భాస్కర్, బొంగు అశోక్‌యాదవ్, మానస రాంప్రసాద్, ఉడుతల సారంగపాణి, నార్ల గిరి రమేష్, నయీముద్దీన్, పులి రజనీకాంత్, శివశంకర్, నలబోల సతీష్, సంపత్ రెడ్డి, కంజర్ల మనోజ్, నజీర్, ఖలీల్, జన్ను జకార్య పాల్గొన్నారు.

డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తా

కాజీపేట : ఎన్నికలలో ప్రత్యర్థులు తమపై తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మరని, నిత్యం ప్రజా సంక్షేమం కొరకు పాటుపడుతున్న తమను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని, డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు, టిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయభాస్కర్ అన్నారు. కాజీపేట పార్టీ కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్కు ర్యాలీగా వెళ్లి దాఖలు సమర్పించిన ప్రత్యర్థులకు దీటుగా ఎన్నికలలో గెలిచి డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తానని, గతంలో, ప్రస్తుతం ఎన్నికలలో గెలవడానికి కారణం టిఆర్ఎస్ పార్టీ కుటుంబం కార్యకర్తలే అన్నారు. జరగనున్న ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుస్తానని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, సుంచు కష్ణ, నార్లగిరి రమేష్, కటపురం రాజు, గబ్బెట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం సమస్యల పరిష్కారం

బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి రోజురోజుకు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, పార్టీలో చేరిన కార్యకర్తలకు గులాబీ కుటుంబంలో సముచిత స్థానం కల్పించడం కొరకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట కు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు శనివారం టిఆర్ఎస్ పార్టీలో చేరగా దాస్యం వినయ భాస్కర్ కాజీపేట పార్టీ కార్యాలయం నందు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, నాయకులు నార్లగిరి రమేష్, సుంచు కష్ణ, దువ్వ కనుక రాజ్, సిరిల్ లారెన్స్,మార్యల కష్ణ, తేలు సారంగపాణి, కాటపురం రాజు, నయిం జుబేర్, పాము రాజేష్, బరిగల వినయ్, సర్వర్, సోనీ, మహమూద్,పిట్టల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని, అధికారం కోసం వీరు ఎంతకైనా తెగిస్తారనివరంగల్ పశ్చిమ ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 5వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో శనివారం హన్మకొండ 5 వ డివిజన్ లో లో కొత్తూర్ జెండా నుండి ప్రారంభమై జంక్షన్, పోచమ్మ గుడి , చాపల మార్కెట్, వినాయక నగర్ రోడ్ నెం.7,5,6, దాసరి వాడ, సూర్యనారాయణ కిరాణం, మాతా బార్, వినాయక నగర్ రోడ్ నెం.1,2,3,4, వికాస్ స్కూల్, రెడ్డి కాలని రోడ్ నెం.1, గుండా కష్ణమూర్తి షాప్, రెడ్డి కాలని రోడ్ నెం. 2,3 నుండి సాగి బుద్ధ భవన్ తోట బడి దగ్గర ముగిసింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం రాగానే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామన్నారు. తొమ్మిదినర సంవత్సరాలల్లో చేయనిది ఎప్పుడు ఏం చేస్తారో ప్రజలు, విద్యావంతులు మేధావులు గమనించాలని ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, అజీజ్ ఖాన్, గాండ్ల స్రవంతి, గుత్తికొండ సురేందర్, విజ్జమ్, శ్రీకాంత్, సిరబోయిన సతీష్, ముప్పిడి శ్రవణ, రంజిత్, బొమ్మతి విక్రం, శివాజీ, సయ్యద్ మన్నన్, రంజిత్,టి. మనోహర్, బాబా భాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కళాకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : అరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



కళాకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ తన నివాసంలో వర్ధన్నపేట గడ్డమీద గులాబి జెండా' పాటను విడుదల చేశారు. తాళ్ళపల్లి తిరుపతి లిరిక్స్, నిర్మాణ సారథ్యంలో నిర్మించిన పాటకు శ్రీనగర్ కాలనీలోని మణిజిన్నా స్టూడియో యజమాని, సినీ సంగీత దర్శకులు మణిజిన్నా స్వరాలు సమకూర్చగ వినాయక్ గానం చేశారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, 1వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గూడూరు తిరుపతి, యూత్ అధ్యక్షుడు గుండా యుగంధర్, ప్రధాన కార్యదర్శి కోడం సందీప్, ఉపాధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్ గౌడ్, వీసం సురేందర్ రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు బిక్షపతి, యూత్ నాయకులు జన్ను యువరాజ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకశిల టెక్నో స్కూల్ లో మాక్ పోలింగ్ సందడి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి ఏకశిల హైస్కూల్‌లో శని వారం మాక్ పోలింగ్ నిర్వ హించారు. ఈ ఎన్నికలలో కొంతమంది విద్యార్థులు నా యకులుగా పోటీలో పాల్గొ నగా మిగతా విద్యార్థులు త మ ఓటు హక్కును వినియో గించుకున్నారు. ఈ మాక్ ఎన్నికల ముఖ్య ఉద్దేశం గురించి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. యువ ఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయ పడుతుందన్నారు. ఈ మాక్ పోలింగ్‌లో నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు ధవీకరణ పత్రాలు జారీ, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మోక్ పోలింగ్ సమయంలో ఎన్‌సీసీ విద్యార్థులు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కేడి.స్వర్ణరాజ్, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి రాంప్రసాద్, ఉపాధ్యాయులు ప్రశాంత్, వీరేశం , శ్రీనివాస్, ప్రియాంక, రీతిక, మానస, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలం సాయిపేటలోని గ్రామపంచాయతీలో వద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని ప్రతీ నెలా మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వద్ధులకు బీపీ,షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం కోరారు.

ధర్మారెడ్డిని గెలిపిస్తే అంతా మాయం

నవతెలంగాణ-ఆత్మకూర్

నాసిరకం పనులు చేస్తూ ప్రశ్నించే ప్రజలపై అక్రమ కేసులు పెట్టి దాడులు దౌర్జన్యాలు చేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని పరకాలలో మళ్లీ గెలిపిస్తే చెరువులను, గుట్టలను మాయం చేస్తాడని పరకాల మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మోలుగూరి బిక్షపతి మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వంగాల సమ్మిరెడ్డి, మంద ఐలయ్య, ఇర్సడ్ల సదానందం, శ్రీకాంత్ రెడ్డి, వంగాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ భయ్య రామరాజు, టింగిలికారి సత్యనారాయణ, బలవంతుల రాజు, బయ్య పైడి కళ్యాణ్, జిట్ట మధు, పిస్తాల సాంబయ్య, బయ్య మాలగం, తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఐనవోలు

కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. హన్మకొండ లోని అరూరి రమేష్ నివాసంలో ముల్కలగూడెం గ్రామానికి చెందిన 100 మందికి పైగా రమేష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బిఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివద్ధిని చూసి టిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నారని సంక్షేమ విషయంలో అధినేత కెసిఆర్ రాజీపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివద్ధిని చూసి ఓటు వేయాలని కేసీఆర్ రైతులకు రైతుబంధు రైతు బీమా 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తూ రైతులను అక్కున చేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని టిఆర్ఎస్ పార్టీ నాకు మూడోసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ఐనవోలు మండలం ముల్కల గూడెం గ్రామం నుండి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండెకారి రాజుతో పాటు రాజ గోపాల్ రెడ్డి, రాజాలు, రాజు, వెంకన్న, గౌతమ్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఎర్రగట్టు గుట్ట జంక్షన్‌లో ట్రాఫిక్ జాం

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- నరకం చూస్తున్న విద్యార్థులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ క్రాసురోడ్డు జంక్షన్‌లో నిత్యం ట్రాఫిక్ జాంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం విద్యా సంస్థలకు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఎంతో కాలంగా జంక్షన్‌లో ట్రాఫిక్ క్రమబద్దీకరణ కోసం ప్రజాప్రతినిదులు, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ట్రాఫిక్ జాంతో ఎర్రగట్టు జంక్షన్ వద్ద వాహనదారులు తలలు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా స్థానిక ప్రజలు కూడా మార్కెట్ సరుకులు కొనుక్కోవడానికి రోడ్డు దాటాలంటే తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ట్రాఫిక్, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎర్రగట్టు జంక్షన్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వాహనదారుల సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు, ఉద్యోగులకు కాలయాపన కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్ది గెలవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఖానాపురం

నర్సంపేట నియోజకవర్గ అభివద్ధి పదాత పెద్ది సుదర్శన్ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందాలని అశోక్ నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేతగాని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిరావు, రసాల రమేష్, గొర్రె రవి, కర్ర రమేష్, ముంద్దగుల రవి, తిరుపతి రెడ్డి, జట్టి వెంకన్న, రమేష్, దుస్స పైడి, జనగం ప్రవీణ్ కుమార్, చెన్నూరి సారంగం, జనగం రమేష్, జాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

నవతెలంగాణ-హన్మకొండ

ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా మాదిగ యువకుల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో వర్గీకరణ అంటూ మోసం చేసిన బిజెపి పార్టీలను మాదిగ మాదిగ జాతి ప్రజలు ఒక్క ఓటు కూడా వేయకూడదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాదిగ మాదిగలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి ప్రతినిధుల బందాన్ని పంపి మాదిగల అభివద్ధి కోసం కషి చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకే వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర కమిటీ ఆదేశాల అనుసారం మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని వారు తీర్మానించారు.

ఈ సమావేశంలో మేడ స్వామి, చిలువేరు సుధాకర్, పోగుల రాకేష్, జన్ను సంజీవ్, పొడిశెట్టి ప్రతాప్, యశ్వంత్,కొడవటి తిరుపతి, చింతల జయరాజు, దార విజయకాంత్, చిట్యాల కుమార్, సురేందర్, స్వామి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గణేష్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రానికి చెందిన పొడిశెట్టి గణేశు ను మేరు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు తాళ్ల సంపత్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు.

అరూరికి గౌడ కులస్తుల మద్దతు

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 64, 46 వ డివిజన్లకు చెందిన గౌడ కులస్తులు బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్‌కి మద్దతు తెలుపుతూ హన్మకొండలోని ఆయన నివాసంలో డివిజన్ కార్పొరేటర్లు అవాల రాధిక రెడ్డి, మునిగల సరోజన కరుణాకర్ అధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ అధ్యక్షులు బోల్లికొండ వినోద్, గౌడ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, సంపత్ గౌడ్, సదానందం గౌడ్, సంపత్ గౌడ్, అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీలోనే కొనసాగుతాం

నవతెలంగాణ-కాజీపేట

బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో ^మ ఫోటోలను వైరల్ చేస్తే ఊరుకునేది లేదని సిపిఐ మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి అన్నారు. మండలంలోని రాంపూర్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల ఆయన సమావేశంలో మాట్లాడుతూ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన భర్త కరుణాకర్ సీపీఐ నాయకులమైన తమను ఇటీవల పిలిచి కడియం శ్రీహరి ఇంటికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో కడియం శ్రీహరి తమతో మాట్లాడకుండా టిఆర్ఎస్ కండువాలు తమకు కప్పడాన్ని సీపీఐ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు.

తాము సిపిఐ పార్టీలోనే కొనసాగుతమన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మునిగాల ఐలయ్య, రాంపూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి మంద సుమన్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీ తో గెలుస్తా : రేవూరి



నవతెలంగాణ-గీసుగొండ

పరకాల ప్రజలు కాంగ్రెస్ కి బ్రహ్మ రథం పడుతున్నారని,రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అఖండ మెజార్టీతో గెలుస్తా అని రేవూరి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎంపిపి సౌజన్య ,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పరకాల అభ్యర్థిరేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు,చేరిన వారిలో బిఆర్ఎస్ నాయకులు బోయిని స్వామి,భూసాని రఘుపతి, రాజు, భూసాని మహేందర్, నాగరాజు, సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్,ఎలుకుర్తి గ్రామపార్టీ అధ్యక్షుడు నల్ల సురేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గారంపల్లి రమేష్, జీవన్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన లటికే శ్రీనివాస్ మృతి చెందగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, గ్రామ ఉప సర్పంచ్ నాగుర్ల ధర్మ రావు, ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు నాగుర్ల సంతోష్ రావు, వరికేల దేవరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి రాజీరు నగూర్ల బాబురావు, నాగుర్లా రాజేశ్వరరావు, సురావు రాజయ్య, సూరవు శివ రావు, ఇటికల నర్సింగరావు, వరికెల రాజు మొడే మోహన్ రావు , హనీగే కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దీపావళి కాకరవత్తుల పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తిమ్మాపూర్ గ్రామంలోని నాయుడు పెట్రోల్ పంపు వెనుక సైడ్ ఉన్న సాయి ఓల్డ్ జ్ హెూమ్‌లో శనివారం ట్రస్ట్ చే వద్ధులకు కాకరవత్తులు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ వద్ధులలో మేము వద్ధులం అనే భావన రాకుండా నీకుమేము తోడుగానే ఉన్నాము అను సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందాన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, కోఆర్డినేటర్ వారణాసి మోహన్, సాయి ఓల్డ్ ఏజ్ హెూమ్ ఇన్చార్జి శ్రీనివాస్, లావణ్య, బిందు ట్రస్ట్ సభ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజ్ గెలుపు కోసం మండలం లోని పలు గ్రామాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. భాగంగా మండలం లోని పర్వతగిరి, అన్నారం షరీఫ్, పెద్ద తండా, రావూరు,మంగ్యా తండా, మరియు బూరుగుమల్ల, హటి యా తండా గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపిటిసి బోట్ల మహేంద్ర, పట్టణ అధ్యక్షుడు కూసం రాంచందర్, గంగాధరరావు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు వంగాల రవీందర్, గొడుగు బిక్షపతి, చల్లా వెంకన్న, బొట్ల కనకరాజు పాల్గొన్నారు.

ఇస్లావత్ తండాలో వంద ఓట్ల సర్వేపూర్తి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని 100 ఓట్ల సర్వే పూర్తయినట్లు ఎన్నికల ఇంచార్జ్ రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ దేవేందర్, బూతు ఇంచార్జ్ భూక్య భాస్కర్, రవీందర్ పాల్గొన్నారు.

పర్వతాల శివాలయంలో పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాకతీయుల కాలం లో సుమారు 800 వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ పర్వతాల శివాలయాన్ని గత ఏడాది నూతనంగా పునరుద్ధరించారు. ఈ సందర్భంగా శనివారం దీపావళి పండుగను పురస్కరించుకుని బరువులాగటం పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో కల్లెడ, ద్వితీయ స్థానంలో నరెంగ తండా, తతీయ బహుమతి రోల్లకల్, వెంకటాపురం గ్రామాలు నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు.

అవినీతి పాలనను అంతమొందించాలి

నవతెలంగాణ-గీసుగొండ

బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించాలంటే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని పరకాల అభ్యర్థి కాళీప్రసాద్ అన్నారు. మండలంలోని వంచనగిరి, శాయంపేట,మరియాపురం, ఊకల్ హవేలీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో కాళిప్రసాద్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జికె రాంబాబు, యుగెందర్, ప్రసాద్, గొదాసి చిన్నా, జాన్ విక్రమ్, రాజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరూరి గెలుపుకు కుల సంఘాల మద్దతు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట ఎమ్మె ల్యే అభ్యర్థి అరూరి రమే ష్ రమేష్ గెలుపుకు మద్దతుగా మండలం లోని ఏనుగల్ విశ్వబ్రాహ్మణ సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు అధ్య క్షులు అరిగెల రామకృష్ణ కార్యదర్శి కాగితాల హరీష్‌లు తెలిపారు. రమేష్ గెలుపుకు విశ్వబ్రాహ్మణ సంఘం 50 కుటుంబాలు ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. అలాగే ఏఎంసీ మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్‌రావు ఆధ్వర్యంలో బీమల్ల చింటు, రాచమల్ల రమేష్ లకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యా రాణి నర్సింగం, మాసాని వెంకట్,గూడ నరేందర్, లింగమూర్తి, పెండ్లి రమేష్, మాసానిరవీందర్, కానిగంటి రవీందర్, బుక్క కుమా రస్వామి, సతీష్‌రావు, లక్ష్మణ్, కమల్ హాసన్, తమ్మిశెట్టి శ్రీను, దుడ్డు మ హేందర్, ఒగ్గుమళ్ళ నవీన్, నల్లపు అశోక్, చిర్ర మహేందర్ ఒగ్గుమళ్ల భాస్కర్, మంకల మొగిలి, మసాని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ముదిరాజ్‌ల మద్దతు అరూరికే

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ కి చెందిన ముదిరాజ్ కులస్తులు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ హన్మకొండలోని అరూరి రమేష్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ మద్దతు తెలిపిన ప్రతి ఒక్క కడుపులో పెట్టి చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివద్ధి సంక్షేమ పథకాలు పార్టీనీ మరొకమారు అధికారంలోకి తీసుకురావడానికి దోహదపడతాయని భీమా వ్యక్తం చేశారు. కుల మతం భేదం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో భూమ సుధాకర్ మత్స్యకార అధ్యక్షులు, ముదిరాజ్ కుల పెద్దలు నారెల్లి సుధాకర్, బొల్లు వెంకటయ్య, భూమా రమేష్,జట్టబోయిన వీరస్వామి, బోనాల వెంకన్న, బొల్లు శ్రీను, పెసరి ముత్తయ్య, నక్కరాజు, నారేలి లక్ష్మణ్, బోనాల హరీష్, పెసరి రమేష్, మట్టిపల్లి అనిల్, నారెల్లి ప్రభాకర్, భూమ శ్రీకాంత్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం : అరూరి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేట రాజేశ్వరి గార్డెన్స్‌లో శనివారం కాంగ్రేస్ జిల్లా నాయకులు చుంచు రవీందర్, పోరిక స్వప్నరాజు నాయక్ ఆధ్వర్యంలో దేవన్నపేట, మునిపల్లి, ఎల్లాపూర్, సుబ్బయ్యపల్లితోపాటు మండలంలోని మడిపల్లి, మల్లారెడ్డిపల్లి, జయగిరి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 800 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడు తూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. ప్రజాసంక్షేమ పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీలోకి రోజురోజుకు చేరికలు పెరుగుతున్నాయన్నారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులోపెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో నందిపాక రాజు, సింగారపు రాధ, సింగారపు రాజేష్, మహేష్, సుమన్, కవిత, మౌనిక, మడిపల్లి నుండి బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాజేష్, బుర్ర శ్రీనివాస్, సుధాకర్, మోడెం రంజిత్, జక్కుల శ్రీశాంత్, చిట్యాల ఉదయ్, మునిపల్లి నుండి సూరం ధర్మారెడ్డి, ఉచిత రాజయ్య, ధార సారాయ్య, సమ్మయ్య, శ్రీధర్, ఎల్లాపూర్ నుండి బొర్ర కమలాకర్, బొర్రా నవీన్, దానేశ్, రఘు, తిరుపతి, కొమురెల్లితో పాటు వివిధ గ్రామాల నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం హర్షణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గుగులోతు దివ్య రాణిరాజునాయక్, రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీమతి లలితాయాదవ్‌ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, పీఏసీఎస్ చైర్మెన్ జక్కు రమేష్, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బండి రజినికుమార్, రైతు కోఆర్డినేటర్ అంచూరి విజయ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మజిల్లా డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్, ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య, నాయకులు పుట్ట రవి, మైఖేల్, యువరాజు, కరుణాకర్, శంకర్, చుంచు రవి, దేవేంద్ర మార్త, సూరం కరుణాకర్, వాసుదేవరెడ్డి, సూరం రాజు, వివిధగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్యాల మెరుగుదలతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నైపుణ్యాలమెరుగుదలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు అని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశో కొరెడ్డి అన్నారు. మండంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో ఐఎస్‌టీఈ కిట్స్ వరంగల్ స్టూడెంట్ చాప్టర్ కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీఎన్నిక, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి క్యాంపస్‌లోని సిల్వర్ జూబ్లీ సెమినార్‌హాలులో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సాంకేతికత పై వినూత్న రీతిలో విద్యార్థి వర్క్‌షాప్‌లను, కాన్ఫరెన్స్ లను నిర్వహించడానికి కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కిట్స్‌డబ్ల్యుస్టూడెంట్ చాప్టర్ విద్యార్థుల కొత్త ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నిక 2023-2024 విద్యా సంవత్సరానికి పనుచేస్తుందన్నారు. సాంకేతిక కార్యక్రమాల నిర్వహణ, భాగస్వామ్యంతో విద్యార్థులు సర్వతోముఖాభివద్ధి సాధిస్తారన్నారు. ఇది వారి నైపుణ్యాలను పంచుకోవడానికి, మెరుగుపరచడానికి దారి తీస్తుందన్నారు. నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, అధునాతన సాంకేతికత పట్ల ఉన్నత స్థాయి ఆలోచనలకు అలవాటు పడతారని ఆయన ఆకాంక్షించారు. ఐయస్‌టిఈ న్యూఢిల్లీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, సెంటర్ ఫర్ ఐస్యూర్ అర్‌ఈ హెడ్ ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర చు కోవడానికి, నైపుణ్యాలను సాధించడానికి వర్క్ షాప్‌ల కు హాజరు కావాలన్నారు. కొత్తగా ఎన్నికైన ఐయస్‌టఈ కిట్స్‌డబ్ల్యు విద్యార్థి చాప్టర్ విద్యార్థి అధ్యక్షుడు కె.మణిజయంత్, ప్రధాన కార్యదర్శులు, కౌశిక్, సోనీ, రాజ్, జాయింట్ సెక్రటరీలు హెచ్.గౌరీ జాహ్నవి, మణిచరణ్, కె.కౌస్తుభ, ఎస్.స్నేహ, కె.ఇందు, బి.రుషికేష్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడు పి.విద్యాశ్రీ, కెవిఆర్‌ఎస్.తేజ, దివ్యశ్రీ, రాజేష్, సుధీంద్ర, ప్రణవ్, సాయిప్రీతం, ఎన్.శ్రీయ, ఎం.అభిషేక్, కోశాధికారి, వి.వైష్ణవి, ఎ.అఖిలేంద్ర, అభిచరణ్‌లను కిట్స్ కళాశాల యాజమాన్యం కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌లు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఐయస్‌టి ఈ న్యూఢిల్లీ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్, విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్ ట్రిపుల్‌ఈ అసోసియేట్ ప్రొఫెసర్ యం.నరసింహారావు, ఐయస్‌టిఈ చైర్మన్ హెచ్.రమేష్‌బాబు, సెక్రటరీ కమ్ ట్రెజరర్ డాక్టర్ టి.సెంథిల్ మురుగన్, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఫ్యాకల్టీ ఇంచార్జి, టెక్నికల్ క్లబ్, డాక్టర్ బి.విజయకుమార్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు వరుసగ, సజన్ వర్మ, అజిత్, కిషోర్, రమేష్, శ్రీనివాస్ రావు, గౌతం, రాజిరెడ్డి, సౌజన్య ప్రదీప్, శైలజ, అనిత, ముఖీం, డీన్లు, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, స్టాఫ్, 90 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ కూటమి విజయకేతనం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి విద్యార్థి సంఘం ఎన్నికల్లో శుక్రవారం విజయం సాధించిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శనివారం రోజున కాకతీయ యూనివర్సిటీ లోపల మరియు మొదటి గేటు ముందు స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశం మొత్తంలో విద్యార్థుల విద్య రంగా సమస్యలను పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ ముందంజలో ఉందన్నారు దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేసిన పోరాటాలు చూసి విద్యార్థులు ఈఎన్నికల్లో గెలిపించారన్నారు కొన్ని మతోన్మాద సంఘాలు ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని కుతంత్రాలు చేసినా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్నికలలో గెలవలేకపోయారన్నారు దీనికి నిదర్శనం ఎస్ఎఫ్ఐ యొక్క పోరాటాలే అని అన్నారు భారతదేశంలోని ఏ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగినా ఎస్ఎఫ్ఐ విజయం సాధిస్తూనే ఉందన్నారు.

ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకొని ఇంకా విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ముందడుగు వేస్తామన్నారు ఈ విజయాన్ని అందించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు పేరుపేరునా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు సభా బాత్ హతిరాం కాకతీయ యూనివర్సిటీ సహాయ కార్యదర్శి స్టాలిన్ అనూష ప్రవళిక శిరీష సందీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ఇందిరమ్మ రాజ్యం : కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం సాధ్యమని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గొర్రె రమేష్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు కేఆర్.నాగరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో తెలంగాణను దోపిడిచేసిన బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోపిడికి పాల్పడి అప్పుల తెలంగాణగా మిగిల్చిన సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు జైలుఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని జోస్యం చెప్పారు. ప్రస్తుతం వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కబ్జాలు చేసి అమాయక ప్రజల భూములను లూటీ చేసారని ఆరోపించారు. నియోజకవర్గంలో తన అనుయాయులతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జాచేసి కోట్లు గడించిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. రేపట్టి ఎన్నికల్లో దోపిడి పాలకులను ఇంటికి పంపిచేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకున్నారని రేపటి ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ ముల్లేమూరా సర్దుకొని ఇంటికి పయణమవ్వడానికి సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కార్పోరేటర్ కంటెస్ట్ అభ్యర్థి నన్నెంశెట్టి స్వామి, మాజీ జెడ్పీటీసీ వింజమూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడెల మురళి, ఆరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్‌కుమార్, సాయిని రాంరాజు, తాళ్ల మధు, శశికుమార్‌లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వర్ధన్నపేట : మునిసిపాలిటీ పరిధిలోని ఫిరంగిగడ్డ ప్రాంతంలో వడ్డెర కులానికి చెందిన బొంత రంగనాథ్ ఆధ్వర్యంలో 100మంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కేఆర్ నాగరాజు మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యలు కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ హయంలోనే పేదలకున్యాయం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా విభజించి ప్రకటించింది కూడా కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ దయ వల్ల అన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు చేతి గుర్తుకే ఓటు వేసి వర్ధన్నపేటలో కె ఆర్ నాగరాజు ను గెలిపించాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ఒర్సు శ్రీను, బొంత పర్వతాలు, ఆలకుంట యాకయ్య,శివరాత్రి ఎల్లయ్య, స్వామి,బొంత వెంకన్న, సోమయ్య, ఓర్సు ఎల్లయ్య, మల్లయ్య, ఆలకుంట్ల ఎర్రయ్య, శివరాత్రి అబ్బయ్య, బొంత స్వామి,కర్రే సారయ్య, పందుల ఎల్లయ్య,సూర ఉప్పలయ్య, బొంత సుధాకర్, పరుశరాములు, తిరుపతి, యాకయ్య చంటి సోమయ్య, రాపేను రాజేష్ తదితరులు చేరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.అప్సర్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, చోటు వలి, మాజీ జెడ్పిటిసి కమ్మగాని ప్రభాకర్‌గౌడ్, బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చిదిరాల కుమారస్వామి, కౌన్సిలర్ సమ్మెట సుధీర్,మాజీ వార్డ్ సభ్యులు సెలివెరు శ్రీధర్ యాదవ్,పట్టణ కార్యదర్శి కొండేటి బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, గంగాధర్‌రావు, పాపారావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సృజోత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు సృజన ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి శనివారం తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్ కుమార్, బి.శివానందలు ఈనెల 10న వరంగల్ లోని లర్నస్ ల్యాండ్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి సృజనోత్సవ పోటీ ల్లో పాటల విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈనెల 15న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను చైర్మన్,ప్రిన్సి పాల్ అండేం కరుణాకర్‌రెడ్డి, ,ఉపాధ్యాయులు, జగదీశ్వర్ వెంకటేశ్వర్లు వీరాచారి, మేడి రమేష్ గౌడ్ బాలరాజు, చేరాలు అభినందించారు.

హస్తం పేదల నేస్తం : దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



హస్తం పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ అని అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి లోని పాత మగ్దుంపురం గ్రామంలో బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు ఆకుల జమున, వార్డ్ మెంబర్ కట్టూరీ మంజులతో పాటు 50 మందికి పైగా మహిళలు, నాయకులు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నన్నే బోయిన రమేష్, బండి హరీష్, బొంత శ్రీనివాస్, కుండే కుమార స్వామి,పోలేపల్లి బిక్షపతి, వేములపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా డిజి స్కూల్లో ఏకో ఫ్రెండ్లీ దీపావళి

నవతెలంగాణ-మట్టెవాడ



పర్యావరణానికి హాని కలిగించని బాణా సంచాలు కాల్చాలని ఏకశిలా డీజీ పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డిలు విద్యార్థులకు సూచించారు. వరంగల్ శివనగర్ లోని పాఠశాలలో శనివారం విద్యార్థులు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. 108 ప్రమిదల్లో దీపాలు వెలిగించడంఆకట్టుకుంది. విద్యార్థులు స్వంతంగా తయారుచేసిన కాలుష్య రహిత క్రకార్స్‌ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటున్నామని కాలుష్య రహిత టపాసులను పేల్చాలని విద్యార్థులు జాగ్రత్తగా దీపావళి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లవ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు రాజ్యం స్థాపించుకొందాం

నవతెలంగాణ-నడికూడ

రైతుకు మేలు చేసే పార్టీలనే గెలిపించుకుందాం.. రైతు రాజ్యం స్థాపించుకుందాం, రైతును రక్షించుకుందామని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో మన చేతిలో ఓటు అనే ఆయుధంతో పనిచేసే ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలన్నారు. రైతులు పండించిన పంట సాగు ఖర్చుకు మూడు రేట్లు ఉండే విధంగా కనీస మద్దతు ధర నిర్ణయించి, ఎంఎస్‌పికి చట్టబద్ధత ప్రకటించి కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. దేశ, రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా వ్యవసాయంపైన ఆధారపడిన ఉన్న రైతులందరం మన సమస్యలు తీరుస్తామని మేనిఫెస్టోలో ప్రకటించే పార్టీలకే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

విశ్వరూప మహాసభకు తరలిన నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు వరంగల్ నగరం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్ పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలివెళ్లారు ఈ సందర్భంగా ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇన్చార్జి ఈర్ల కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న పోరాటం అంతిమ దశకు చేరిందన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో నాయకులు జన్ను మధుకర్, కలకోట గిరి, సుధాకర్, మల్లన్న, మహేందర్, కోమల ఉన్నారు.

పర్వతగిరి : మండలం లోని ఆయా గ్రామాల నుండి విశ్వరూప మహాసభకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కుల పెద్దలు బస్సుల ద్వారా హైదరాబాద్ కు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్, తాళ్ల రమేష్, జిల్లా ధర్మయ్య, మాంకాల శ్రీను, దబ్బేట నరసయ్య, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అన్యాయం జరిగితే సహించేది లేదు

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ అభ్యర్థిగా భూ కబ్జాదారునికి లిక్కర్ వ్యాపారికి కేటాయించి తమకు అన్యాయం చేశారని, తనకు న్యాయం జరగకపోతే మూ కుమ్మడి రాజీనామాలు చేయడానికి కార్యక ర్తలు సిద్ధంగా ఉన్నారని, నేటి సాయంత్రం వరకు ఓపిక పట్టాలని పార్టీ అధిష్టానం తెలి పిందని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘ వరెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కాజీపేట లోని టేకులగూ డెంలోని జంగా రాఘవరెడ్డి నివాసంనందు శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం జంగా రాఘవరెడ్డికి సముచిత స్థానం కల్పించాల ని, లేనిపక్షంలో మూకుమ్మ డి రాజీనామాలు చేస్తామన్నరు. ని త్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తికి వరంగల్ పశ్చిమ ని యోజకవర్గ టికెట్ కేటాయిం చలేదన్నారు. ఈ సం దర్భంగా రాఘ వరెడ్డి మాట్లాబ డుతూ నేటి సాయంత్రం వరకు ఓపిక పట్టాలని పార్టీ అధిష్ఠానం సూచిం చినట్లు తెలిపారు.తనది కాంగ్రెస్ కుటుంబమని, 30ఏళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తున్నా నన్నారు. పార్టీలో కష్టనష్టాలు పడుకుంటూ ఐదు నియోజ కవర్గాల్లో క్యాడర్‌ను కాపాడుతు న్నానని, కోట్ల రూపాయలు పార్టీ కోసం ఖర్చుపెట్టానన్నారు.



వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ టికెట్ లిక్కర్ వ్యాపారి ఇచ్చి తమకు అన్యాయం చేస్తు న్నారని మండి పడ్డారు. ఇప్పటికీ పార్టీ అధిష్ఠా నంపై నమ్మకం ఉందని అన్నారు. పార్టీ తమకు సముచిత స్థానం కల్పిం చకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేయ డానికి కార్యకర్తలు సిద్ధం గా ఉన్నారని, అనుని త్యం కార్యకర్తలను కాపా డుకుంటూ ప్రజా సమ స్యల పరిష్కారం కొరకు నిరంతరం కషి చేసిన తమకు టికెట్ కేటాయించకుండా పార్టీ అన్యాయం చేసిందని, తమకు జరిగిన అన్యాయాన్ని కార్యకర్తలు సహించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్రకు వెంకటరమణారెడ్డికి పట్టం కట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసినఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి సార్వత్రిక ఎన్నిక ల్లో మరోసారి పట్టం కట్టాలని శాయంపేట ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ శనివారం ఉపసర్పంచ్ సుమన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వినుకొండ శంకరాచారి, రాజ్ కుమార్, కొత్తపల్లి రవి, ఎండి.రాజ్ మహమ్మద్, మోహన్ పాల్గొన్నారు.

కొండా సురేఖకే మా మద్దతు

నవతెలంగాణ-మట్టెవాడ

రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేసిన కొండ సురేఖ తూర్పులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మధ్య విమోచన ప్రచార కమిటీ, డైరెక్టర్ దాసి రాందేవ్, బత్తిని రామనారాయణ, తాళ్ల పెల్లి సందీప్‌లు మద్దతు తెలిపారు.

పెద్దికి ఆర్‌పీఐ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-చెన్నారావుపేట



అసెంబ్లీఎన్నికల్లో నర్సంపేట బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డికి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండి యా సంపూర్ణ మద్దతు ప్రకటించిందని,ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య అ న్నారు. శనివారం మండల కేంద్రంలోనీ బిఆ ర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి గెలిచాకఎంతో అభివద్ధి జరిగిందన్నారు. ఈ సమా వేశంలో సర్పంచ్ కుండే మల్లయ్య, జెడ్పి కోఆప్షన్ సభ్యులు రఫీ, రాస మల్ల సతీష్, మూడు రమేష్ ,గుగులోతు రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యం

నవతెలంగాణ-ధర్మసాగర్



కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమవుతుందని స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. శుక్రవారం మండలంలోని దేవనూరు, సోమదేవరపల్లి, ముప్పారం, నారాయణగిరి గ్రామాలలో ఇంటింట ప్రచారాన్ని ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్, కేంద్రంలో బిజెపిల పాలనలో ప్రజలకు ఓరగాపెట్టింది ఏమీ లేదని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పడక ముందు టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్లో విలీనం చేస్తామని అమ్మ సోనియా అమ్మకు ఇచ్చిన మాట నిలుపెట్టకపోవడం మొదటగా కెసిఆర్ వ్యక్తిత్వాన్ని తేటతళ్లం చేస్తుందని దుయ్యబట్టారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం అని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని,డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని, ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని కల్లబొల్లి మాటలతో స్వార్థపూరితమైన కుటుంబ పాలనకు నిలువెత్తు సాక్షంగా చెప్పవచ్చని ఆరోపించారు.

వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ద్యేయమని వికలాంగులు నిరుద్యోగ యువత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వికలాంగుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పల్లకొండ కుమారస్వామి, వికలాంగుల రాష్ట్ర నాయకులు ఎండి అలీ, బి.ఆర్.ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



కుటుంబ పాలనను అంతమొందించాలి

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను నట్టెట్ట ముంచుతున్నదని రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలలో అవినీతి పాలన కుటుంబ పాలనను అంతమొందించాలని డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపిని గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి అన్నారు. శనివారం నడికూడ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఆడబిడ్డను ఆశీర్వదించాలి : కీర్తిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి గెలిపించాలని బిజెపి అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో శనివారం యువకులు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, తాటికొండ రవికిరణ్, నరహరిశెట్టి రామకష్ణ, మంద సురేష్, కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ కు వర్ధన్నపేట విద్యార్థులు



నవతెలంగాణ-వర్ధన్నపేట

31వ జాతీయ బాలల కాంగ్రెస్ ప్రదర్శన బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్ నేషనల్ స్కూల్ వరంగల్ నందు శుక్రవారం రోజున నిర్వహించిన సైన్స్ఎగ్జిబిషన్లో జిల్లాలోని ప్రభుత్వ , ప్రయివేటు పాఠశాలల నుండి 105 ఎగ్జిబిట్స్ రావడం జరిగిం ది. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి విద్యా రు లు బి.రంజిత్, కే. ప్రదీప్‌లు తయారు చేసిన హెల్దీ ఐఫ్లెక్స్, ఫర్ హెల్దిఐస్ అనే ప్రాజెక్ట్ అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచి మొదటి స్నానాన్ని సాధించి రాష్ట్ర స్మాయి సైన్స్ కాంగ్రెసు కు ఎంపిక కావడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు కౌటం ధనలక్ష్మి (బయోసైన్) గైడ్‌టీచర్‌గా వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా గైడ్ వ్యవహరించిన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ కతిమా కాటుకా వలన సైడ్ ఎఫెక్ట్ రావడమే కాకుండా కంటిలో పొరలుగా వస్తాయని, వీటి నివారణకోసం సమాజ సిద్ధమైన, తక్కువ ధరతో, చలువగా ఉండే విధంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా పిల్లలచే తయారు చేయించడం జరిగిందని గైడ్ టీచర్ కాటం ధనలక్ష్మిపై పేర్కోన్నారు . ఈ ప్రాజెక్టు జిల్లాలో మొదటి స్థానం సాధించడంతోపాటుగా రాష్ట్ర స్థాయికి కి ఎంపిక కావడంతో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి విద్యార్థులకు షీల్డ్, మెమోరండం అందజేశారు., విద్యార్థులు రాష్ట్ర సాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాపాక సదానందం హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గైడ్ టీచర్ కాటం ధనలక్ష్మి ని, విద్యార్థులను ఎస్ఎంసి చైర్మన్ నారాటి ఎల్లయ్య అభినందనలు తెలియజేశారు.

కాంగ్రెస్‌లో చేరిన గుండ్రపల్లి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు నంద నాయక్ బిజెపి నుంచి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో నందనాయక్, మందడపు ఎల్లారావు, వేల్పు గొండ ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, వల్లెం ప్రవీణ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోళ్ల శివకుమార్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు దొంగల వేణు, కాంగ్రెస్ నాయకులు గోపగాని బాలరాజు, కొల్లూరి శ్రీనివాస్, లాక శ్రవణ్ కుమార్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.